కరీంనగర్ వార్త
శనివారం 29, అక్టోబర్ 2022 16 పేజీలు



## పెండింగ్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి




2లో...



## రూ. కోట్లలో అందని
# వడ్డీ రాయితీ
### నాలుగేళ్లుగా ఎదురు చూపులు

**సిరిసిల్ల ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మహిళా సంఘాల మహిళలకు కుటుంబపరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు అందిస్తోంది. మహిళా సంఘాలు వాటిని సకాలంలో చెల్లించే సంఘాలకు వడ్డీ రాయితీని ఇస్తోంది. కానీ గత నాలుగేళ్లుగా రాయితీపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ప్రతి సంవత్సరం రుణాలు ఇస్తుంది. కానీ ప్రభుత్వం నుండి మహిళలకు ఇవ్వాల్సిన రాయితీ గురించి మర్చిపోయింది. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మహిళా సమాఖ్య సంఘాలకు రావాల్సిన వడ్డీ రాయితీ కోసం సంవత్సరాలుగా నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వం ఎప్పడి నుండో వడ్డీ లేని రుణాలు అందిస్తామని ప్రభుత్వం చెప్పిన మాట ఉత్తిదే అని మహిళా సంఘాలు వాపోతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పట్టణాలలో ఆయా మండలాల్లో మహిళా సంఘాల సభ్యులు తమ వ్యక్తిగత కుటుంబ మరియు వ్యాపార అభివృద్ధికి రుణాలు తీసుకున్నారు.





ప్రయోగాత్మకంగా పంట సాగు చేస్తున్న రైతులు

ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత మంది రైతులు సాగు చేసే అవకాశం

2 లో..

## డ్రాగన్ ఫ్రూట్
# ఆదాయం ఘనం

**పెగడపల్లి - ప్రభాతవార్త :** సంప్రదాయ పంటలైన మొక్కజొన్న, వరి, పసుపు, మిర్చి పంటల సాగుకై రైతులు మొగ్గు చూపుతుంటారు. ప్రభుత్వం వీటికి ప్రత్నామయంగా డిమాండ్ ఉన్న పంటల సాగు చేయాలని సూచిస్తుంది. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన వెల్మ రాంరెడ్డి అనే రైతు 20 గుంటల భూమిలో డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేస్తున్నారు. రాంరెడ్డి ఈ సంవత్సరం జనవరిలో మొక్కలు నాటి సాగు ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామం నుండి ఒక్కో మొక్కకు రూ.70 కి కొనుగోలు చేయగా 20 గుంటల భూమిలో 200 సిమెంట్ స్తంభాలు పాతి ఒకొక్క స్తంభానికి పది మొక్కలు చొప్పున నాటారు.

## మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలతో
# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెరిగాయి

కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



8వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మాతా, శిశు ఆరోగ్యం పట్ల తీసుకున్న జాగ్రత్తతో, మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలు దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేతా మహంతి



2వ పేజీలో...

**వేములవాడ, ప్రభాతవార్త :** క్షయ వ్యాధి గ్రస్తులకు త్వరితగతిన స్వస్థత చేకూరేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కృషి చేయాలని తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేతా మహంతి అన్నారు. అగ్రహారంలోని చీర్లవంచ ఆర్అండ్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ప్రయోగశాల, ఫార్మా గదిని పరిశీలించారు. ప్రయోగశాలలో పరీక్షలు జరుపుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

# క్షయ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 20 క్షయ వ్యాధి బాధితులకు పౌష్టిక ఆహార కిట్‌లను అందించారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎక్కడ జరిగింది, మందులు వాడుతున్నారా ? ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు, అందరికీ పరీక్షలు చేపించారా, పోషకాహారం అందజేత ఏమైనా ప్రయోజనం ఉందా అంటూ ప్రశ్నించారు. డాట్ చికిత్స పూర్తి నయం అయ్యే వరకు తీసుకోవాలన్నారు. ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం ద్వారా పోషకాహారంతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి మెరుగైన వైద్యంతో పాటు పోషకాహారం అందేలా చూడాలన్నారు. జిల్లాలో న్యూట్రిషన్ రీహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే మంజూరు చేస్తామని చెప్పారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సంచాలకులు, వైద ్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

జీవిత చరమాంకంలో ఉన్న పేషెంట్లకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి

**రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేత మహంతి**

దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ జీవన చరమాంకంలో ఉండి అయిన వారి నుండి నిరాదరణకు గురైన వారికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ పాలియేటివ్ కేర్ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేత మహంతి వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి.స్యతప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు మహేష్‌లతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని పాలియేటివ్ కేంద్రంను సందర్శించారు. దీర్ఘకాలిక వ్యాధులతో



బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ కేంద్రం వైద్యాధికారి డా.మీనాక్షి సంచాలకులకు వివరిస్తూ గత ఆరు మాసాల నుండి పాలియేటీవ్ కేర్ ద్వారా 239 మంది ఔట్ పేషెంట్ల నమోదు కాగా 90 మంది ఇన్ పేషెంట్లుగా వైద్యం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 7 మంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ సేవలు పొందుతూ తుదిశ్వాస విడిచారని వివరించారు. అన్ని కేసులకు జెన్యూన్‌గా సర్వీస్ అందించాలని సూచించారు. చివరి దశలో ఉన్న వారు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే అవకాశం ఉన్న దృష్ట్యా వారికి సాంత్వన చేకూర్చేలా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మీనాక్షి, ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్, ఐఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రూ. కోట్లలో అందని వడ్డీ రాయితీ

మొదటి పేజీ తరువాయి...

మహిళామణులు చిరు వ్యాపారులుగా ఎదగాలని ఆదాయ అభివృద్ధికి కృషిచేసి కుటుంబానికి అండగా నిలవాలని ప్రభుత్వం ఏటా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి మహిళ పథకాలతో రుణాలు అందిస్తూ వస్తుంది. రుణాలుగా తీసుకున్న మహిళా సంఘాల మహిళలు సక్రమంగా చెల్లిస్తున్నారు. కొందరు మాత్రమే రుణాలు తిరిగి చెల్లించడంలో జాప్యం జరుగుతుందని అధికారులు తెలిపారు.

**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)**

2017 నుంచి 2022 వరకు సిరిసిల్ల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నుండి బ్యాంకు లింకేజీ రుణాలు 137 కోట్ల, 69 లక్షల, 54 వేల రూపాయలు సిరిసిల్ల, వేములవాడలో ఉన్న మహిళ స్వయం సహకార సంఘాలకు రుణాలు ఇచ్చారు. 2017 నుంచి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు తీసుకొని చెల్లించిన వడ్డీపై వడ్డీ రాయితీ మహిళా సంఘాలకు రూ.13 కోట్ల, 5 లక్షల, 14 వేల 227 వందల రూపాయలు రావాల్సి ఉంది.

**శ్రీనిధి రావాల్సిన వడ్డీ రాయితీ...** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా 2018 మార్చి వరకు మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ ప్రభుత్వం అందించింది. శ్రీనిధి మహిళా బ్యాంకు నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించాల్సిన వడ్డీ రాయితీ కోట్లలో మిగిలిపోయింది. మహిళా సంఘాలకు సంవత్సరాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. 2018-19లో రూ.7కోట్ల 81 లక్షలు, 2019-20లో రూ.8 కోట్ల 34 లక్షలు, 2020-21లో రూ.8 కోట్ల 69 లక్షలు, 2021-22లో రూ.8 కోట్ల 69 లక్షలు, శ్రీనిధి ద్వారా రుణాలు ఇచ్చిన వాటిపై వడ్డీ రాయితీ సుమారుగా రూ.32 కోట్ల 53 లక్షల రూపాయలు, మెప్మా నుండి బ్యాంకు లింకేజీ రుణాలు ద్వారా వచ్చే వడ్డీ రాయితీ రూ.13 కోట్ల 5 లోల 14 వేల రూపాయలు జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీ రాయితీ ఉందని అధికారులు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో 88 స్లామ్ సమైక్యలు



సిరిసిల్ల విలీన గ్రామాలు కలుపుకొని ఉన్నాయి. ఒక్కో స్లామ్ సమైక్యలో 230 నుంచి 25 వరకు మహిళా సంఘాలు ఉంటాయి. సిరిసిల్ల పట్టణంలో 2,296 మహిళా సంఘాలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా మొత్తం 14,034 మహిళా సంఘాలు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే వడ్డీ రాయితీ చెల్లించి మహిళా సంఘాల సభ్యులను ఆదుకోవాలని మహిళా సంఘాలు కోరుతున్నారు.

**నిరీక్షిస్తున్నాం...: మహిళా సంఘం సభ్యురాలు**

వడ్డీ రాయితీ కోసం సంఘం సభ్యులం ఎదురుచూస్తున్నాం. ఈ కష్టకాలంలో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుంది. శాఖ సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించాలి.

**నేరుగా సంఘాల ఖాతాలో జమవుతాయి...:** రునాలు తీసుకొని సకాలంలో చెల్లించిన సంఘాలకు వడ్డీ రాయితీ ఇస్తుంది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ ప్రభుత్వం వెసలుబాటు కల్పించింది. అయితే 2018 నుంచి వడ్డీ డబ్బులు జమ కావడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయాల్సి ఉంది. అవి రాగానే మహిళా సంఘాల ఖాతాలో జమవుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్‌డివో అధికారి గౌతమ్‌రెడ్డి తెలిపారు.

# డ్రాగన్ ఫ్రూట్... ఆదాయం ఘనం



మొదటి పేజీ తరువాయి...

ఎకరంలో పండించే పంటను అధ్యధిక సాంద్రత పద్ధతి ద్వారా 20 గుంటలలో డ్రగాన్ ఫ్రూటి ప్లాంట్స్ ట్రెల్లిస్ మెతడ్ వైర్ల పద్ధతి ద్వారా క్రింద ఒక వరుస, మధ్య ఐదు, పైన ఆరు వరసలతో వైర్లతో 2000 మొక్కలు నాటారు. మొక్కలు నాటాడానికి, బింధు సేద్యం పైపులకు 20 గుంటల సాగుకు రూ.5 లక్షల పెట్టుబడి పెట్టారు.

**ఒకే సారి పెట్టుబడి...25 ఎళ్లపై దిగుబడి..:**

డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను ఒక్కసారి నాటితే సుమారు 25 ఎళ్ల పై బడి వరకు పంట దిగుబడి వస్తుందని, మొదటి సంవత్సరం కాత వస్తుందని, మొదటి సంవత్సరం కాస్త తక్కువ, రెండో సంవత్సరం నుండి దిగుబడి రెట్టింపు ఆవుతుందని రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా మార్కెట్లో విక్రయిస్తే ఒక డ్రాగన్ ఫ్రూట్‌కు రూ.120 పలుకుతుందన్నారు.

**20 గంటల భూమిలో ప్రయోగాత్మకంగా...**

**వెల్మ రాంరెడ్డి, మద్దులపల్లి**

నాకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమిలో 20 గుంటల భూమిలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశా. మార్కెట్‌లోడ్రాగన్ ఫ్రూట్‌కి మంచి డిమాండు ఉండటంతో సాగుకి ముందుకు వచ్చా. పంట సాగుకు ప్రభుత్వం రాయితీలు అందించి, పంటపై అధికారులచే రైతులకు అవగహన కల్పించి, రైతులను ప్రోత్సహిస్తే మరింత మంది రైతులు సాగుచేసే అవకాశం ఉంది.

# పెండింగ్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి



మొదటి పేజీ తరువాయి...

**- పెండింగ్, గ్రేవ్,ఎస్సీఎస్టీ క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ కేసులపై తీసుకున్న ప్రత్యేక చర్యలకు జిల్లా ఎస్పీని అభినందించిన రాష్ట్ర డిజిపి**

**- పోలీస్ కమీషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర, ఫంక్షనల్ వర్టికల్, హెచ్‌ఆర్‌ఎంఎస్, సైబర్ క్రైమ్‌ల సమీక్ష నిర్వహించిన రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి జిల్లాల ఎస్పీలతో, పోలీస్ కమిషనర్లతో పెండింగ్ ఉన్న కేసుల గురించి, ఫంక్షనల్ వర్టికల్, సైబర్ క్రైమ్‌ల గురించి డిజిపి ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ పెండింగ్ కేసులు, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ, ఎస్టీ, గ్రెవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకున్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు .కొత్త కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్ కేసులను సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారుల పని చేయాలన్నారు. పెండింగ్, గ్రెవ్, ఎస్సీ, ఎస్టీ క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ కేసుల ఫైల్లను క్లియర్ చేయడంలో కృషి చేసిన జిల్లా ఎస్పీని, జిల్లా అధికారులను డిజిపి అభినందించడంతో పాటు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పని చేయాలన్నారు. కోర్టు కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా ట్రయల్ సమయంలో పోలీస్ అధికారులు సంబంధిత కోర్టులకు వెళ్లి గ్రేవ్,నాన్ గ్రేవ్, మహిళలకి సంబంధించిన కేసులలో సాక్షాలను మోటివవేట్ చేయాలని సూచించారు. కోర్టుస్టే ఉన్న కేసుల్లో జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత కోర్టులకు హాజరై కేసును త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని ప్రతి కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ రాయాలని,దీనికి సంబంధించి డిఎస్పీలు,యూనిట్ ఆఫీసర్‌లు మానిటర్ చేయాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నేరస్తులకు శిక్షల శాతం పెంచే విధంగా అధికారులు చర్యలు ఉండాలని ప్రతి గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి కోర్టులో ట్రయల్ నడిచే సమయంలో సాక్షులను బ్రీఫ్ చేయాలని సూచించారు. వర్టికల్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులకు ఎక్కువ కేసులల్లో కన్విక్షన్ సాధించిన వారికి సేవ పథకం,ఎక్కువ కేసుల్లో లైఫ్ కన్విక్షన్ సాధించి వారికి ఉత్తమ సేవ పథకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌హెచ్‌ఓలలు, రిసెప్షన్, బ్లూ కోట్స్,పెట్రో కార్స్, స్టేషన్ రైటర్లు, క్రైమ్‌రైటర్లు, క్రైం సిబ్బంది, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, వారెంట్, సమన్స్ సిబ్బంది,టెక్ టీమ్,5 సెస్, మెడికల్ సర్టిఫికేట్స్, ఎఫ్.ఎస్.ఎల్ సెక్షన్ ఇంచార్జ్, ఐఓలు, జనరల్ డ్యూటీ సిబ్బందికి సంబందించిన వర్టికల్స్‌పై డిజీపి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ సింధూ శర్మ, డిఎస్పీలు రామానుజన్, ప్రకాష్, రవీంద్ర రెడ్డి, ఎఓ అమర్నాథ్, ఎస్బీ, డిసిఆర్బీ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, మల్లయ్య, సరిలాల్, సిఐలు, కోటేశ్వర్, రమణమూర్తి, ఐటీకోర్, డిసిఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏరియా స్టోర్స్‌ను పరిశీలించిన కార్పోరేట్ జీఎం

**భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

సింగరేణి కార్పోరేట్ జీఎం స్టోర్స్ పీసీహెచ్ బాసానిరెడ్డి శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని స్టోర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టోర్స్ జీఎం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రక్షణకు సంబందించిన సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను తప్పకుండా పాటించాలని, తద్వారా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం జీఎం ఆఫీస్‌లో నిర్వహించిన సమీక్షకు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అద్యక్షత వహించగా ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఫిట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం రామలింగం, డిజిఎం సిహెచ్ రవీందర్, విశ్వనాథ్, రమేష్‌బాబు, రామక్రిషా ్ణరెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ పాల్గ్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

# వాడీవేడీగా మండల సర్వసభ్య సమావేశం

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

చందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడీవేడీగా జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రైతు భీమాకు సంబంధించిన పేర్లను వ్యవసాయ అధికారి తెలపకుండా సంఖ్యను పెంచడం ఏమిటని లింగంపేట ఎంపీటీసీ రమేష్‌రావు ప్రశ్నించగా వ్యవసాయ అధికారి మహేశ్వరి లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించారు. బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు రైతు చైతన్య సదస్సులు ఏర్పాటు చేయడం లేదని, పంటలపై అవగాహన కల్పించడం లేదన్నారు. చేశారు. వరిధాన్యం కొనుగోలు జరుగుతున్న తరుణంలో సంబంధితశాఖ వారు సభకు హాజరు కాకపోవడం



ఏమిటని సభ్యులు ప్రశ్నించారు. ధాన్యం రోడ్లపై ఆరబోయడం వలన వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని చందుర్తి ఎంపిటిసి పులి రేణుక ప్రశ్నించారు. గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్లలో అవసరమైన మందులు అందుబాటులో ఉండడం లేదని బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి ప్రశ్నించగా అన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి మసూద్ అహ్మద్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ ఉద్యానవన అధికారి గోవర్ధన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం ఒక ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు అందజేయడం జరుగు తుందన్నారు. మహిళా సంఘాల రుణాల మంజూరు విషయంలో సీఏలు 2 వేల రూపాయల వరకు డిమాండ్ చేసి తీసు కుంటున్నారని చందుర్తి ఎంపిటి పులి రేణుక ఐకెపి రజిత దృష్టికి తీసుకెళ్లగా ఆమె మాట్లాడుతూ సీఏలకు 3900 రూపాయల వరకు వేతనం వస్తుందని ఎవరూ కూడా వారికి అదనంగా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ‘మల్లిఖార్జున ఖర్గే’ నియమకం హర్షణీయం

### -కాంగ్రెస్ ఎస్సి సెల్ మండలాధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున ఇటీవల ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఎస్సి సెల్ మండలా ధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి దళిత వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు అధ్యక్షుడు కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ప్రస్తుత సమయంలో ఆయన సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగే ఖర్గే నేతృత్వంలో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికులుగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపూర్ చెరువులో చేపల పంపిణీ

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మత్స్యకారుల సంక్షేమం కోసం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మండలంలోని సిరిపూర్ గ్రామ సర్పంచ్ భుక్యా గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువులో శుక్రవారం 24వేల చేప పిల్లలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘ సభ్యులు వెల్పుల శ్రీనివాస్, నరేష్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మెట్‌పల్లి కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరం చంద్, కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌లు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు కొమొరెడ్డి కరం చంద్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు రైసోద్దీన్, కంతి హరికుమార్, పెంట ప్రణయ్, మోసిన్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలి

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>



తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల నవంబర్ 1న మల్యాల మండలం రాంపూర్‌లో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ తడగొండ సత్యరాజ్ వర్మ కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని రాంపూర్, వడ్డెర కాలనీలో పర్యటించి షర్మిల పాదయాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రజా ప్రస్థానం పేరిట షర్మిల చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మూడు బైకులు స్వాధీనం, ఇద్దరిపై కేసు నమోదు

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

మల్యాల క్రాస్ వద్ద శుక్రవారం సాయంత్రం మల్యాల సిఐ రమణ మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఇద్దరు యువకులు అనుమానస్పందంగా కనిపించడంతో వారిని విచారించగా వారి వద్ద దొంగలించిన మూడు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం మల్యాలకు చెందిన మనోజ్, బలవంతపూర్‌కు చెందిన వంశీ అనే ఇద్దరు యువకులు కలిసి ఇప్పటి వరకు తాము మూడు బైక్‌లను దొంగలించినట్లు తెలిపారని, ఈ మేరకు వారి వద్ద నుండి సుమారు రెండు లక్షల 90వేల విలువ గల మూడు



బైకులను స్వాధీనం చేసుకుని ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## దాడికి కారకులైన వారిని తక్షణమే ఆరెస్ట్ చేయాలి

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



ఈనెల 18న పట్టణానికి బాధితుడు అమ్ముల రణధీర్‌పై వేములవాడకు చెందిన బోయిని అనిల్ వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం పట్ల స్టేషన్‌కు మాట్లాడానికి వెళ్దామని భారతీయ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దయ్యి రఘువీర్, భూరం నరేష్‌లు స్టేషన్ గేటు ఎదురుగా ఉండగా 8మందిలో త్రాగి ఉన్న బోయిని అజయ్, బోయిని విజయ్, సాయి అనే గుండాలు వచ్చి పోలీస్ స్టేషన్ సమీపంలోనే వారిపై దాడికి పాల్పడ్డారాని ఇట్టి దాడికి పాల్పడిన వారిని తక్షణమే ఆరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని ఎఐఎయుఎస్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు మూల్ నివాసి మాలజీ, జైభీం శక్తినేత దొన్కంటి లింగం, ధర్మారం గ్రామ నేత నారపాక చంద్రయ్య మహారాజ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆరపేటలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువనేత రఘువీర్, నరేష్‌లకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగప్రసాద్, రజక్, నేరేళ్ళ రమేష్, గంగాధర్, కొండయ్య, పూర్ణపు జీవన్, సోమిడి మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాలు, పునాదుల ధ్వంసంపై ఫిర్యాదు

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>



మండలంలోని ఆత్మనగర్ గ్రామస్థులకు చెందిన, ఆత్మకూర్‌లోని పాత ఇళ్ళ స్థలాలను, పునాదులను ధ్వంసం చేశారాని తెలుపుతూ తహసీల్దార్ సత్యనారాయణకు బాధితులు శుక్రవారం మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో విడిసి, గ్రామ పంచాయితీ వారిపై ఫిర్యాదు చేశారు. మా అనుమతి లేకుండా కూల్చి వేసి, మమ్మల్ని బెదిరిస్తున్నారాని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మనగర్ గ్రామస్థులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - సాహెబ్ హుస్సేన్

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



రైతుల గోస తెలంగాణ ప్రభుత్వానికి, సిఎం కేసీఆర్ కు పట్టడం లేదని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభి ంచాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయి దాదాపు 20 రోజులు గడుస్తున్నా ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతులు పండించిన పంటను క్వింటాల్‌కు 1500, 1600 రూపాయలకు దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి రైతులపై నిజమైన ప్రేమ ఉంటే రైతులను ఆదుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. .

## ఏబీవీపీ నగర కార్యదర్శిగా సునీల్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టనంలోని అఖిల భారతీయ విద్యార్థి కోరుట్ల నగర కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. వీరిలో నగర కార్యదర్శిగా మాడవేని సునీల్, నగర ఉపాధ్యక్షులుగా ప్రణయ్, ఆదిత్య, శివకుమార్, నగర సంయుక్త కార్యదర్శులుగా సాయిచంద్, శ్రవణ్, మానస, బాలికల కన్వీనర్‌గా భావన, కోకన్వీనర్‌గా రుచిష్య, స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ కన్వీనర్‌గా మహదేవ్, స్టూడెంట్ ఫర్ సేవా ఇంచార్జీగా సంజీవ్, స్పోర్ట్స్ ఇంచార్జీగా అజయ్, సభ్యులుగా అజయ్, భారత్, మణిదీప్, సౌమిత్, నిఖిల్, మహేందర్, అక్షయ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విభాగ్ సంఘటన మంత్రి రాజుసాగర్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్‌ను 1949స్థాపించిన నుండి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమించారని, విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలు కాకుండా సామాజిక సమస్యలపైన ఉద్యమాలు చేస్తుందని జ్ఞానం, శీలం, ఏకతతో విద్యార్థులందరినీ జాతీయత భావం దేశభక్తి వైపు నడిపుస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని



గెలిపించాలని కోరుతూ నాంపెల్లి మండలం మహ్మదాపూర్ గ్రామంలోని 298బూత్‌లో కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయమనిచ, బీజేపీ ప్రభుత్వం చేస్తున ్న అభివృద్ధి చేసి ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్, నాయకులు పీసరి నర్స య్య, ఇందూరి తిరుమలవాసు, దాసరి రాజశేఖర్, గిన్నెల అశోక్, ఆకుల రంజిత్, రమేష్, శివచరణ్, రోహిత్, జ్ఞానేశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో తిమ్మాపూర్ బీజేపీ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మునుగోడులో జరిగే ఉప ఎన్నికల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు శుక్రవారం ప్రచారంలో పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలోని నరేంద్రమోడీ చేస్తున్న వివిధ రకాల పథకాలపై వివరించినట్లు మండల అధ్యక్షుడు సుగూర్తి జగదీశ్వరచారి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామ చేసిన పరిస్థితులను స్థానిక ప్రజలకు వివరించినట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క దురాగతాలను అడ్డుకోవాలంటే మునుగోడులో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఓటర్లతో పేర్కొన్నట్లు జగదీశ్వరచారి తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, గట్టుప్పల్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌రెడ్డి, గట్టుప్పల్ మాజీ సర్పంచ్ నామని జగన్నాథం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారంలో ఉపాధ్యక్షుడు మాడ వెంకట్‌రెడ్డి, తిమ్మాపూర్ బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, స్థానిక బీజేపీ నాయకులు, వార్డు సభ్యులు పగిల్ల శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



మునుగోడులో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమె ్మల్యే నన్నపనేని నరేందర్ పద్మశాలీల మనోభావాలను దెబ్బతిసే విధానం వ్యవహరించిన తీరుకు నిరసనగా స్థానిక కార్గిల్ చౌరస్తా కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద కోరుట్ల పద ్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఎమె ్మల్యే నరేందర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘ నాయకులు మాట్లాడుతూ ఎమె ్మల్యే నరేందర్ ఒక నేతన్న ఇంటికి ప్రచారానికి వెళ్లి మరమగ్గంపై కాలువేసి కూర్చోని ఫోటోలకు పోజులివ్వడం పద్మశాలీలను కించపరిచే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. పద్మశాలీలందరికీ తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, నాయకులు గడ్డం మధు, గుడ్ల మనోహర్, రాపెల్లి సురేష్, ముల్క ప్రసాద్, జక్కుల ప్రసాద్, రాడం అశోక్, రాజగంగాధర్, అందె రమేష్, నారాయణ, ధనుంజయ్, రాజశేఖర్, నవీన్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, పద్మశాలీ సంఘ నాయకులు, కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్లకు జ్ఞాపిక అందజేత

రామడుగు ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిల్ విండో చైర్మెన్ మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత వెంకటేశ్వర్‌రావు వివాహ వార్షికోత్స వం సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం వారి నివాసంలో కలిసి వీర్ల కవిత వెంకటేశ్వర్‌రావు దంపతుల చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపూర్ మాజీ సర్పంచ్ చాడ చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లంక మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అద్యక్షులు అరపెల్లి ప్రశాంత్, నాయకులు కల్లెపల్లి ప్రహ్లాద్, గంగి ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## డేటా ఎనాలసీస్ రంగంలో విస్తృత అవకాశాలు

### -ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సోమయాజులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:






డేటా అనాలసీస్ రంగంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ట్రిపుల్ ఐటీ(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్) డైరెక్టర్ డీవీఎల్ఎస్.సోమయాజులు తెలిపారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో డేటా అనలైటిక్స్ అంశంపై శుక్రవారం గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. డేటా అనలైటిక్స్ ఆవశ్యకతను వివరించారు. ఒక కంపెనీ విజయవకాశాలు మెరు పడడానికి డేటా అనలిస్టులుగా మారాలని సూచించారు. ప్రస్తుతం డేటా అనలిస్టులకు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. వాస్తవిక ప్రపంచంలో డేటా అనలిస్ట్ ప్రాముఖ్యత, ఆధునిక టూల్స్, టెక్నిక్స్ మరియు విజయవంతమైన డేటా అనలిస్ట్‌లుగా ఎదగడానికి దోహదపడే అంశాలను వివరించారు. విధ్యార్థులు ఇటువంటి విషయాలన్ని నేర్చుకొని దేశం గర్వించే ఉన్నత స్థితికి ఎదగాలని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్‌రావు సూచించారు.




## రక్షణతో లక్ష్యాలను సాధించాలి:డైరెక్టర్ సత్యనారాయణ రావు

రామగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త



ప్రతినిత్యం కార్మికులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ ఈ అండ్ ఎం, ఆపరేషన్స్ డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా ఓసిపి2 వ్యూపాయింట్ నుంచి గనిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తిని కలిసి కట్టుగా సాధించాలన్నారు. గనిలో నిలిచిన నీటిని త్వరిగతిన పంపుల ద్వారా బయటకు పంపించా లన్నారు. అందుకు తగు ప్రణళికలతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు ఎలీషా, డీజీఎం కార్పొరేట్ ఈ అండ్ ఎం వెంకటేశ్వర్ రావు, ఎల్పి పిఓ కొలిపాక నాగేశ్వర్ రావు, ప్రాజేక్టు ఇంజనీరు రఘురాం, నాగరాజు, రామారావు,తదితర అధికారులున్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### -మున్సిపల్ కమీషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరు బాధ్యత తీసుకోవాలని మున్సి పల్ కమీషనర్ నరసింహ అన్నారు. ఉదయం స్థానిక 8వ వార్డు మార్కొండయకాలనీ పారిశుధ్య పనులను, నీటి సరఫరా విధానాన్ని మున్సి పల్ కమీషనర్ వార్డు కౌన్సి లర్ చింతల సునీతరాజుతో కలిఇ పరిశీలించారు. పలు పారిశుద్ధ్య సమస్యలపై ప్రజలు కమీషనర్‌కు తెలపగా, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తున్నారని మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ అన్నారు. గ్రామానికి చెందిన ఎన్.వీరమ్మ రూ. 60వేలు, బూడిద కనకయ్య రూ.25వేలు, బూడిద శంకరమ్మ రూ.5వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వాటిని శుక్రశారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తమకు ఆర్థిక మంజూరు అయ్యేల కృషి చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీటీసీ శైలజజితేందర్‌రెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఉపసర్పంచ్ అనిల్‌గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నార్ల అశోక్, అక్కెపల్లి కొమురయ్య, బీనపెల్లి శ్రీనివాస్, రావుల మల్లేశం, గుంటి వెంకటేష్, గుర్రాల వెంకన్న, బౌత్ గంగాధర్, ఎండీ.మహ్మద్, ఎడ్ల తిరుపతిరెడ్డి, సుదోని వేణుమాధవ్, బీనపల్లి బాలయ్య, బీనపల్లి కనకయ్య, కొలిపాక రాజయ్య, కొలిపాక శ్యాం, బూడిద రమేష్, కొలిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## శ్రీనివాసరావుకు ఎన్‌హెచ్‌ఆర్సి ధృవీకరణ మానవ హక్కుల ప్రతిజ్ఞ పత్రం జారీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నపూర్ గ్రామనికి చెందిన హక్కుల నేత, జాతీయ మానవ హక్కుల మండలి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అయిల్నేని శ్రీనవాసరావుకు భారతదేశ జాతీయ మానవ హక్కుల కమీషన్ అధికారికంగా మానవ హక్కుల ప్రతిజ్ఞ ధృవీకరణ ప్రతం జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్సి సెక్రటెరీ జనరల్ దేవేంద్ర కుమార్ సింగ్ శుక్రవారం ఇట్టి దృవీకరణ పత్రాన్ని జారీ చేశారు. శుక్రవారం జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు డా. పి. సంపత్ కుమార్ వాట్సాప్ ఫోన్ ద్వారా అయిల్నేని శ్రీనివాసరావుకు ఇట్టి సందేశాన్ని చేరవేసి అభినందించారు. ఎలాంటి వివక్ష లేకుండా అందరి హక్కులను పరిరక్షించాలని, హక్కుల సాధనను ప్రోత్సహించాలని అందులో సూచించారు. ఇతరుల మానవహక్కులకు భంగం కలుగకుండా స్వేచ్ఛగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ప్రోత్సహించాలని అందులో పేర్కొన్నట్లు సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా శ్రీనివాస రావు విలేకరులతో మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప గుర్తింపును ఇచ్చిన ఎన్‌హెచ్ ఆర్సికి, జాతీయ మానవ హక్కుల మండలికి, జాతీయ అధ్యక్షులు డా. పి. సంపత్ కుమా ర్‌లకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తనపై ఎంతో విశ్వాసంతో అప్పగించిన భాద్యతలను నెరవేరుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధనకై కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో హక్కుల అండగా నిలిచి, న్యాయపోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.



**శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు**

జాతీయ మానవ హక్కుల కమీషన్ గుర్తింపుతో మానవ హక్కుల ప్రతిజ్ఞ ధృవీకరణ పత్రం పొందిన అయి ల్నేని శ్రీనివాస రావును సామాజిక కార్యకర్త, హక్కుల నేత, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగా రెడ్డితో పాటు, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, హక్కుల కార్యకర్తలు, నేతలు మొగుళ్ల భధ్రయ్య, నక్క గంగారాం, బాస మహేష్, మ్యాడం జలేంధర్, అప్పం చిన్నారెడ్డి, ప్రభాకర్, భీమేష్, బొజ్జ ప్రకాష్, యం. శివకృష్ణ, గుగులోతు బాలాజీ, నాగరాజు, నక్క చంద్రమౌళి, తదితరులు అభినందించారు. శ్రీనివాస రావు సేవలను, పోరాట పటిమలను గుర్తించిన జాతీయ మండలికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## కల్వచర్లలో స్వచ్ఛ శుక్రవారం

*రామగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం సందర్బంగా పారిశుద్ధ్యంపై ప్రజలకు సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో అవగహాణను కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం సందర్బంగా సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు తదితర మెలకువలపై అవగహాణ కల్పించారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల గుండా ఉన్న చెత్తను గ్రామా పంచాయితీ సిబ్బందితో తొలగించారు. కాగా ఈ స్వచ్ఛ శుక్రవారం సందర్బంగా చేపడుతున్న అవగహన కార్యక్రమంను, తొలగింస్తున్న చెత్త ప్రదేశాలను ఎంపిడిఓ రమేష్, ఎపిఓ కాటం భాస్కర్ పరిశీలించి ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో నీరు నిలవకుండా, నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తగు సూచనలు చేశారు.

## అనసూయమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం వితరణ

*రామగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త*



మండలంలోని లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలకు చెందిన ఇరువురు ఇటీవలే మరంణిచగా వారి కుటుంబాలకు చంద్రుపట్ల ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం వితరణను శుక్రవారం రామగిరి బీజేపి నాయకులు చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంకు చెందిన రామిండ్ల కవిత, రాజాపూర్‌కు చెందిన ఎండీ దస్తగిరిలు ఇటీవలే ఆనారోగ్య కారణాలతో మరంణిచారు. కాగా రాష్ట్ర బీజేపి నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాలతో రామగిరి మండలంలోని సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్ ఇరువురు కుటుంబాలను పరామర్శించి సానూభూతిని వ్యక్తం చేశారు. అనంతరం చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇరువురు కుటుంబాల సభ్యులకు 25 కిలోల బియ్యం చొప్పున 50 కిలోల బియ్యంను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యాట బుమేష్, రమేష్, తోట్ల రాజు, సతీష్, లింగయ్య, తదితరులున్నారు.

## ఐటిఐ కళాశాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### - హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

టిఎస్ ఆర్టీసీ వరంగల్ ఐటిఐ కళాశాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత తెలిపారు. జమ్మికుంట పట్టణం బస్టాండ్‌లో హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత మాట్లాడుతూ... 2022 - 2023 సంవత్సరానికి గాను టిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించే వరంగల్ ఐటిఐ కళాశాల నందు ట్రేడ్‌ల యందు అవకాశం ఉన్నందున స్ధానిక ఆసక్తి గల అభ్యర్ధులు ఐటిఐ తెలంగాణ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్ధులకు ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదే విధంగా స్ధానిక డిపోలో కానీ స్ధానిక రీజియన్ కార్యాలయంలో గాని ఉచితంగా నమోదు చేసుకోగలరని తెలిపారు. అ అవకాశాన్ని స్ధానిక యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్నేహితుని కోసం లక్ష్మీపూర్ యువకులు ఆర్థిక సాయం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చిర్ర ప్రశాంత్ గత కొద్ది రోజులుగా మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నప్పుడు, అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున అతనికి మెరుగైన చికిత్స నిమిత్తం కొంత సాయం అర్థించగా, మెగా యూత్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఆర్థిక సహాయం చేయాలని కోరగా, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు ప్రశాంత్ స్నేహితులు ఆన్లైన్ ద్వారా కూడా కొంత ఆర్థిక సహాయాన్ని అందించగా, అమెరికాలో ఉన్న లక్ష్మీపూర్‌కు చెందిన మిత్రులు యల్లా తరుణ్‌శ్రీపాల్, గోవర్ధన్, సంగీత్ సాగర్, మధుసూదన్, మహేష్‌లు కూడా రూ. 28,700/- ఆర్థికసాయం అందించారు. మొత్తం ఒక లక్ష రూపాయలు జమచేసి ప్రశాంత్ తల్లిదండ్రులు ఆయన చిర్ర రాజయ్య లక్ష్మిలకు ఈ నగదును శుక్రవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా సహక రించిన గ్రామ ప్రజలకు స్నేహితులకు, యూఎస్ఏ మిత్రులకు పేరుపేరునా ప్రశాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాతర్ల శ్రీనివాస్, మంకాలి శంకర్, నక్క శ్రీనివాస్, చిర్రా వంశీ, నక్క చరణ్, శ్రీను, గంగాధర్, అవినాష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి బిజెపి శ్రేణుల నిరసన

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



కమాన్‌పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి బిజెపి శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ పిచ్చి పిచ్చి ఆలోచన చేస్తూ బిజెపిని బదునాం చేయాలని చూస్తూ తానే బలైపోతున్నాడని అన్నారు. ఇక నుంచి అయినా ఆయన పని ఆయన చేసుకోవాలని, బిజెపి పనిని పార్టీ చేసుకోనివ్వాలని, అనవసరంగా ఇబ్బంది పెడితే ఇబ్బంది పాలవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, ఇరుగురాల్ల పోషం, మల్లారపు అరుణ్ కుమార్, మట్ట మల్లేష్, వడ్లకొండ తిరుపతి, జంగపల్లి శేఖర్, ఇరుగురాల పరమేష్, రాజబాబు, గట్టు శ్రీనివాస్, చిప్పకుర్తి సాగర్ తదితరులున్నారు.

## ప్లాస్టిక్ రహిత సిరిసిల్లగా మార్చడానికి కృషి చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



ప్లాస్టిక్ రహిత సిరిసిల్లకు మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యలయంలో పంక్షన్‌హాల్ నిర్వహకులతో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ప్లాస్టిక్ సంబంధిత వస్తువులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పంక్షన్ హాల్‌లో ప్లాస్టికును వాడకుడాదని సూచించారు. పంక్షన్ హాల్‌లో వ్యర్థ్యలను తడి, పోడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందించాలని అన్నారు. పంక్షన్‌హాల్‌లో ప్లాస్టిక్ గ్లాస్‌లో, కవర్లు వాడకం తగ్గించాలని అన్నారు. సంగిల్ యూజ్ ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను పంక్షన్ హాల్‌లో అనుమతించకుడదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ అన్సారి, వినయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ నాయకుడికి మాతృవియోగం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి తల్లి రామోజు భారతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రోజున సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గీకురు రవీందర్‌తో బాటు పలువురు టీఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అనంతరం పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ రమణారెడ్డి, ఎస్సై దాస సుధాకర్, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, నాయకులు తాళ్ళపెల్లి సంపత్, ఉల్లెంగుల ఏకానందం, ఎండీ సర్వర్‌పాషా, చెల్పూరి విష్ణమాచారి, కొమ్ము కొమురయ్య, వంతడ్పుల దిలీప్, తాళ్ళపెల్లి తిరుపతి, కాశబోయిన నర్సయ్య, గందె సంపత్, మంకు శ్రీనివాస్‌రెడ్డి, అన్మాండ్ల సత్యనారాయణ, బోయిని సదయ్య తదితరులు శుక్రవారం రోజున జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## లైన్స్ క్లబ్ మెంబర్ బెల్లం శ్రీనివాస్ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం

రామగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త



సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ మెంబర్ బెల్లం శ్రీనివాస్ (సింగరేణి సివిల్ ఇంజనీరు) సంస్థలో పని చేస్తున్న పలువురు కాంట్రాక్టు కార్మికులకు ప్రమాద భీమాను శుక్రవారం ఉచితంగా వారికి చేయించి మానవత్వంను చాటుకున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో ఇటీవలే నూతనంగా లైన్స్‌క్లబ్ ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవలు చేయ్యడంకు మెంబర్‌గా కొనసాగుతున్నారు. కాగా ఈ క్రమంలో సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న 20మంది కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు భారోసా కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతో పోస్టల్ భీమా పథకంలో ఒక్కొక్క కార్మికునికి రూ.399 విలువ గల పథకంలో వారి సొంత ఖర్చులతో నమోదు చేయించి కార్మికుల కుటుంబాలకు భారోసా కల్పించి మానవత్వం చాటుకున్నారు. అంతే కాకుండా పలువురు ఈ లైన్స్‌క్లబ్ ద్వారా సహాయం చయడంకు లైన్స్‌క్లబ్ మెంబర్ బెల్లం శ్రీనివాస్ ( సింగరేణి సివిల్ ఇంజనీరు) ఆదర్శంగా నిలిచారు. అనంతరం 20మంది కార్మికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మూల్మూరి శ్రీనివాస్, యాకుబ్ పాషా, వెంకటేష్, నరేష్, రమేష్, మల్లయ్య, తదితరులున్నారు.

## రాజీవ్ గాంధీ నూతన విగ్రహ ఏర్పాటు స్థలంను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి బస్‌డిపో ఎదుట జాతీయ రహదారిపై గల దివగంత నేత, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని గత ఏడాది క్రితం మద్యం మత్తులో లారీ ఢీకొట్టడంతో విగ్రహం పూర్తిగా ధ్వంసం అయింది. అట్టి విగ్రహాన్ని యధావిధిగా పునర్‌నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి మున్సిపల్ కమీషనర్‌కు, డిఎస్పి, సిఐ, ఎస్సైలకు లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకుని నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై స్పందించిన ఎమ్మెల్యే విగ్రహ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా అట్టి విగ్రహ స్థలాన్ని గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సినయర్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌లు సందర్శించి నూతన విగ్రహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురభి ఆశోక్, బాశెట్టి హరీష్, పెంట ప్రణయ్, రాజేశ్వర్, విజయ్, పాల్గొన్నారు.

# పద్మశాలీల మగ్గాలపై కాలుపెట్టి అవమానించిన ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి

### - మెట్‌పల్లి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో డిఎస్పికి వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం అధ్యక్షతన మెట్‌పల్లి పట్టణ, మండల పద్మశాలి కుల బాంధవులు శుక్రవారం సమావేశమయ్యారు. ఇటీవల మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేంధర్ పద్మశాలీల మగ్గాలపై కాలుపెట్టి పద్మశాలీల మనోభావాలు దెబ్బతీశారాని ఈ ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మార్కండేయ సంఘ భవనం నుండి డిఎస్పి కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్ళి డిఎస్పి రవీంధర్‌కు వితని పత్రం అందజేసి అనంతరం పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ పట్టణాధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ తక్షణమే ఎమ్మెల్యే నరేంధర్‌పై కేసు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, టిఆర్ఎస్ పార్టీ పరంగా సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి జైలుకు పంపించాలని వెంటనే పద్మశాలీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరుద్దరణ కాకుండా పార్టీ పరంగా చూసుకోవా లనిలేకపోతే పద్మశాలీలు తిరగబడి పద్మశాలీలను అవమానించిన పార్టీలకు, వ్యక్తులకు తగిన గుణపాఠం చెబు తామని ఈ సంఘటనను ఎవరూ మార్పిడి చేశారాంటూ మాట్లాడుతున్న ఈ ఎమ్మెల్యే ఋజువు చేయాలని లేని పక్షంలో భేషరతుగా పద్మశాలీ కులబాంధవులందరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మెల్యే నరేంధర్‌ని పద్మశాలీలు ఆయన ఎక్కడికి వెళ్ళినా అడ్డుకుంటారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పద్మశాలి మండలాధ్యక్షుడు గూడూరు తిరుపతి, సంఘ సభ్యులు భీమనాతి సత్యనారాయణ, చాట్ల గణేష్, భాస్కర్, ఆనందు, ద్యావనపల్లి గణేష్, అన్నం నాగరాజు, అంజయ్య, పోతు లక్ష్మణ్, శివాజీ, రవీంధర్, జగన్, బోగ రాజగంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలకు మద్దతుగా చెన్నమనేని శ్రీనివాసరావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గం పాదయాత్రలో భాగంగా వైఎస్ షర్మిల మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ ముందు రైతులకు మద్దతుగా షర్మిల చేయబోవు ధర్నాకు మద్దతుగా సిఎస్ఆర్ ఫౌండేషన్ చెన్నమనేని శ్రీనివాసరావు సంఘీభావం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా దివంగనేత, మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూతురు వైఎస్ షర్మిల 2800కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ముందు ధర్నా చేస్తూ ఇప్పుడున్న ప్రభుత్వానికి కనువిప్పు చేయాలనుకోవడం చాలా సంతోషకరమని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీ పునరుద్దరణకు అడుగులు వేయాలన్నారు. ఫ్యాక్టరీ పునరుద్దరణలో చాలా మంది రైతులకు మేలు జరుగుతుందని, గల్ఫ్ వలస వెళ్ళడం తగ్గుతుందని యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, గల్ఫ్ బాధితులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఊటూర్‌లో ఉచిత నేత్ర వైద్య శిభిరం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఊటూర్ గ్రామంలో లయన్స్‌క్లబ్ రామగుండం, కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్యశిభిరంలో లయన్ ఐ హాస్పిటల్ రేగుర్తి వైద్యులు కంటి వైద్య పరీక్ష నిర్వహించారు. కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఉచిత వైద్యశిభిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఊటూరు సొసైటీ అధ్యక్షుడు లయన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి కోరారు. చుట్టుపక్కల గ్రామాలనుండి తరలివచ్చి ఉచిత వైద్యశిభిరంలో వైద్య పరీక్షలు పలువురు నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ మమతశ్రీనివాస్‌రెడ్డి, ఊటూర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, క్లబ్ అధ్యక్షుడు లయన్ రాజేందర్, లయన్ పిడిజి ముద్దసాని ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కార్యధర్మ మల్లికార్జున్, ఎల్లప్ప, తిలక్, చక్రవర్తి, క్లబ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ళయినా మారని ధరణి ఎందుకు...?

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కేవలం పదినిమిషాల్లో క్రయ విక్రయాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ధరణి పోర్టల్ ఆచరణలో మాత్రం పూర్తిగా విఫల మైందని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసు నూరి ఆనంద్ విమర్శించారు. శుక్ర వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ధరణి ప్రారంభించి నేటితో రెండేళ్లు పూర్తి కాగా రోజురోజుకు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి రైతులతో పాటు, అధికారుల్లో కూడా అవినీతి తారాస్థాయికి చేరుకుందన్నారు. ధరణి ఎప్పుడూ పని చేస్తుంది, ఎప్పుడూ పనిచేయడం లేదో అన్న కనీస సమాచారం కూడా అధికారుల వద్ద ఉండటం లేదన్నారు. భూముల్ని ప్రభుత్వం ఎన్ని సార్లు సర్వేలు, రిసర్వేలు, డిజిటల్ సర్వేలు చేసిన కూడా లోపాలు మాత్రం సరికావడం లేదన్నారు. జిల్లాకో ట్రిబ్యునల్ ఏర్పాటు చేయకుండా రెవెన్యూ కోర్టులని ఎందుకు రద్దు చేశారో ప్రభుత్వానికే తెలియాలన్నారు. గత ఐదేళ్ళుగా మ్యానువల్ పహనీలు ఎందుకు రాయడం లేదో ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలన్నారు. రెండేళ్ళు గడిచిన రైతులకు కనీస సేవలు అందించలేని ధరణి పోర్టల్ ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా ధరణి సాంకేతిక సమస్యలను సరిదిద్దాలని, లేకపోతే పొరుషానికి పోకుండా ధరణి పోర్టల్‌ను ప్రభుత్వాం వెంటనే రద్దు చేసి మునుపటి రీతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసా గించాలని సూచించారు.

## బీజేపీ, టీఆర్ఎస్ రోడ్డెక్కి నిరసన చేయడం సిగ్గుచేటు

### -జిల్లా కాంగ్రేస్ ప్రధానకార్యదర్శి సంపత్‌గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు కొనసాగుతూ నాయకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేస్తూ రోడ్డెక్కి ధర్నా రాస్తారోకో చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై మండల అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నరేంద్రమోడీ, కేసీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. బీజేపీ టీఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మునుగోడు ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. దేశ రాష్ట్ర ప్రజలను మోసం చేసే బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల హామీలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు చలిగంటి సంపత్, పెంచాల రాజయ్య, గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, గట్టు శ్రీధర్, అపరాజు శ్రీనివాస్, కొండ్ర సురేష్, రాపాక సుభాష్, మీసా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత, మనందరి బాధ్యత

### - ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పోతారం గ్రామంలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీలను, మురుగు కాలువలను, పరిసరాలను పరిశీలించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు



చేశారు. ఆయన వెంట సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపీవో వేణు మాదవ్, ఎఫ్ఎస్ఓ నర్సయ్య, గ్రామ కార్యదర్శి జీవన్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, ఆశా కార్యకర్త జోష్న, ప్రజలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీల్లో సింగరేణి విజయం సాధించాలి

**- సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీలలో సింగరేణి జట్లు విజయం సాధించాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలపై జీఎం ఎ.మనోహర్, జీఎం రెస్క్యూ ఎస్‌వెంకటేశ్వర్ రావు మాట్లాడారు. అక్టోబర్ 11, 12వ తేదీలలో నిర్వహించిన జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచిన వారిని సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసి రెండు టీములను నవంబర్ 14 నుంచి 18 వరకు రాజస్థాన్, ధరిబా మెటల్ మైన్స్‌లో జరుగనున్న ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీలకు పంపించడం కోసం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జీఎం తెలిపారు. అలాగే జిడికె 7 ఎల్ఇపి గని బొగ్గు మంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతుల నిమిత్తం నవంబర్ 3న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయడం జరిగిందని, ప్రజా అభిప్రాయ సేకరణకు వచ్చే అతిథులకు, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులకు, ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటానికి అన్ని విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జీఎం తెలిపారు. సమావేశంలో ఎస్‌ఓటూజీఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డ్టార్ రాజేశ్వర రావు, మెనేజర్ ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, రెస్క్యూ ఇన్‌స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

భారత ప్రభుత్వం శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బహుజన చక్రవర్తి అయిన సర్దార్ సర్వాయి పాపన్న పోస్టర్ స్టాంప్‌ను విడుదల చేయడం పట్ల కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రాజయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు నగునూరి నర్సయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంగలి రాజయ్య గౌడ్, సలహాదారుడు కమ్మగోని చల్మయ్య గౌడ్, అధికార ప్రతినిధి బొమ్మగాని అనిల్ గౌడ్, కార్యదర్శి కమ్మగోని మల్లయ్య గౌడ్, మంథని డివిజన్ అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్, రామగిరి మండల అధ్యక్షులు మల్యాల మోహన్ గౌడ్, కమాన్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులు పుల్ల చందు గౌడ్ తదితరులున్నారు.



## క్షేమంగా ఇళ్లకు... థాంక్యూ కేటీఆర్

వీర్నపల్లి, ప్రభాతవార్త:

దుబాయిలో చిక్కుకున్న యువకులు ఎట్టకేలకు క్షేమంగా ఇళ్లకు చేరారు. హైదరాబాదు ఏయిర్‌పోర్టులో శుక్రవారం వీర్నపల్లి మండల తెరాస నాయకులు యువకులను స్వాగతించారు. మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ ప్లకార్డులను ప్రదర్శించారు. కంపెనీలో గొడవల కారణంగా తమను పోలీసులు స్వదేశానికి రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేయడంతో వెంటనే గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షుడు గుండెల్లి నర్సింహులును పంపారని తెలిపారు. పదిహేను రోజులపాటు గది, ఆహారాన్ని సమకూర్చి మంత్రి కేటీఆర్ స్వంత ఖర్చులతో స్వదేశానికి రప్పించారని పేర్కొన్నారు. ఏయిర్ పోర్టులో దిగిన యువకులకు వాహనాన్ని సమకూర్చి ఇంటికి పంపారు. వీరిని దిగబెట్టే బాధ్యతను నలిమెటి చంద్రం తీసుకున్నారు. ఇళ్లకు వచ్చేందుకు కృషి చేసిన మంత్రి కేటీఆర్‌తోపాటు తెలంగాణ ప్రభుత్వం, గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షుడు నర్సింహులు, ఇండియన్ ఎంబసీ అధికారులకు యువకులు అరవింద్, స్వామి, రాము, అనిల్, తిరుమల్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు సురేష్‌నాయక్, తెరాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, తెరాస మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాంనాయక్, మాజీ ఉపాధ్యక్షుడు నలిమెటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.



## నలుగురి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలి

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆర్నకొండ గ్రామంలో బిజేపి మండల అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ హజరై మాట్లాడుతూ ఇటీవల మునుగోడులో జరిగే అసెంబ్లి ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుస్తారని సర్వేలో చేప్తుంటే అధికార టిఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతో నలుగురు అధికార పార్టీకి చెందినటువంటి శాసనసభ్యులు బిజేపి పార్టీ వారు కొనుగోలు చేస్తున్నారనే పోలీస్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన నలుగురు ఎమ్మెల్యేలు దిగజారిన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా సమస్యలు తీర్చే నాయకులే తప్పుడు ప్రచారం చేయడం టిఆర్ఎస్ నాయకులకే చెల్లుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి వారిని సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలుతీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి, బిజేపి నాయకులు జొంగొని తిరుపతిగౌడ్,



ముద్దం చందు, శ్రీపాద రవి, కొత్తూరి భూమయ్య, అరుణ్‌కుమార్, బిల్లాడి సత్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, అజయ్, ప్రవీణ్, శివకుమార్, రాకేష్, సాయి, పాల్గొన్నారు.

## గొల్లపల్లిని సందర్శించిన కెవికె శాస్త్రవేత్తల బృందం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీని కెవికె శాస్త్రవేత్త బృందం



విస్తరణ విభాగం డాక్టర్ వినోద్, పశు పోషణ నిపుణురాలు డాక్టర్ అర్చన, గృహ విజ్ఞాన స్పెషలిస్ట్ నవ్య, వ్యవసాయ శాఖ ఎఓ, ఎఈవోలు శుక్రవారం సందర్శించారు. పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూరగాయల పంటలో చీడ పీడల నివారణ, వరిలో కంకి నల్లి నివారణ చర్యల గురించి, రాబోయే యాసంగికి నూనె గింజ విత్తనాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో చొప్పదండి ఎఎమ్‌సి భూపాలపట్నం, రుక్మాపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, సంఘం సిఇఒ కల్లెం తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు చిలుక లింగయ్య, ఎలేటి లావణ్య తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి లావణ్య, ఉపసర్పంచ్ ముద్దసాని చిరంజీవి, టిఆర్ఎస్‌పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ, నాయకులు గడ్డం చుక్కారెడ్డి, రామకృష్ణ, కర్రె శ్రీనివాస్, గన్ను శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యమే మహాభాగ్యము

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

మనం తీసుకునే అహారం ను బట్టి మన ఆరోగ్యం ఆదారపడి ఉంటుందని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాద్యాయిని వి రాధారాణి అద్యక్షతన నిర్వహించిన శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఉచిత ఉదయ పోషకా ఆహార పానీయ పంపిణి కార్యక్రమ ప్రారంభకులుగా హజరై మాట్లాడుతూ ఆరోగ్యమే మహాబాగ్యమని అరోగ్యాన్ని మించింది ప్రపంచంలోనే ఏది లేదని కావున ఆరోగ్యానికి సంబందించిన ఆహారాన్ని తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. పోషక విలువలతో కూడిన రాగిజావాను శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి సౌజన్యంతో మన పాఠశాలకు తీసుకురావడం విద్యార్థులకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, కౌన్సిలర్ రాజన్నలప్రణిత రాజు, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఉదయ పోషక విలువలు పానీయ పంపిణి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ కన్నం రమేష్, పాఠశాల అన్నపూర్ణ కార్యకర్త మాదుగుల రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేలవేణి రామస్వామి, ఉపాధ్యాయ బృందం ఏసుదాసు, రాజమని, మహేష్, వల్లవి, తిరుపతి, శ్రీదర్, క్రాంతి, సూర్య, ప్రకాష్, గోపాల్, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు ఎంత న్యాయం జరిగింది ?

**- 360 మంది నుంచి రూ. 30 నుంచి 40 కోట్ల వసూలు**

**- 17 మందికి రూ.50లక్షలు పంచారు**

**- అఖిల పక్షం నుంచి వైదొలిగిన ఎర్ర జెండా పార్టీలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితులు ఎంతో ఆసక్తిగా చూస్తుండగా వారికి ఊహించని గుదిబండ ఎదురయ్యింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే ఒక అఖిల పక్ష కమిటీని రూపొందించారు. ఆ కమిటీ దాదాపు రెండు నెలల పైచిలుకు కాలంగా అన్ని వివరాలు సేకరించింది. బాధితుల పక్షాన నిలబడ్డ అఖిల పక్షం ఇటీవల జరిగిన ఒక విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం 11కోట్ల రూపాయలు వసూలు అయ్యిందని ఒకరు, 12.50కోట్లు వసూలు అయ్యిందని మరో లెక్క చెప్పగా, 16 నుంచి 17 కోట్ల రూపాయలు చేతులు మారాయని అఖిల పక్షానికి చెందిన ఒక నాయకుడు వెల్లడించాడు. ఇందులో సబ్ కాంట్రాక్టర్లు అయిన గుండు రాజు 98 మంది వద్ద నుంచి 5.50కోట్ల రూపాయలు, గోపగాని మోహన్ గౌడ్ 145 మంది నుంచి 7కోట్ల రూపాయలు వసూలు చేశాడని అఖిల పక్షం నాయకులే విలేకరులకు తెలిపారు. ఇందులో 3.90కోట్ల రూపాయలు ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి కాంట్రాక్ట్ పొందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ కాంట్రాక్టర్‌కు చెల్లించినట్లు తెలిపారు. 12.50 కోట్ల రూపాయల నుంచి 4 కోట్ల రూపాయలు కాంట్రాక్ట్‌కు ఖర్చులు పోగా, 7.50కోట్ల రూపాయలు పంచేందుకు ప్రయత్నం చేస్తామని అఖిల పక్షం నాయకులు సూచన ప్రాయంగా తెలిపారు. ఇదే సమయంలో ఈ నెల 25వ తేదీ దీపావళి లోగా చెల్లిస్తామని తెలిపారు. ఇందులో డబ్బులు చెల్లించాల్సిన సబ్ కాంట్రాక్టర్లు సమయానికి చెల్లించని కారణంగా కొంత మేరకు ఆలస్య మవుతుందని, మరో వారం రోజులు సమయం తీసుకుంటామని అఖిల పక్షం ప్రకటించినప్పటికీ ఈ నెల 27వ తేదీ గురువారం నాడు 50లక్షల రూపాయలు 17 మందికి పంపిణీ చేశారు. 50లక్షల రూపాయలు వారి నుంచి వసూలు చేయడమే తమకో పెద్ద సమస్యగా మారిందని అఖిల పక్షం నాయకులు వెల్లడించారు. ఈ 50లక్షల రూపాయలు 17 మంది బాధిత కార్మికులకు పంపిణీ చేశారు. అయితే ఎవరికి ఎంత ఇచ్చారో విలేకరులకు మాత్రం వివరించలేదు. దీంతో అఖిల పక్షం కమిటీ నుంచి బయటకు వస్తున్నట్లు సిపిఎం పార్టీ సభ్యుడు వై.యాకయ్య, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సభ్యుడు కె.రాజయ్య వెల్లడించారు. తమకున్న ఇతర పనుల దృష్ట్యా తాము అఖిల పక్ష కమిటీలో కొనసాగలేమని తెలిపారు. బాధితులు ఎవరైనా తమ సహాయం కోరితే తప్పకుండా వారికి న్యాయం జరిగేలా ముందుంటామని తెలిపారు. మరోమాట వీరు అఖిల పక్షంలో ఒక రాజకీయ ఎత్తుగడ కారణంగానే చేరినట్లు వారు వ్యాఖ్యానించడం గమనార్హం. ఏది ఏమైనా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు వసూలు చేసిన డబ్బులు పంచడానికి నాయకులు ముందుకు వచ్చిన వసూలు చేసిన దళారులు, తీసుకున్న సబ్ కాంట్రాక్టర్లు, బ్రోకర్లు, సెలెంట్ పైరవీకారులు డబ్బులు తిరిగి ఇవ్వడానికి సాహసం చేయడం లేదు. ఇంత కాలంగా సబ్ కాంట్రాక్టర్లను అఖిల పక్ష కమిటీని సమన్వయ పరిచి ఏదో చేయాలనుకున్న తమకు మనస్ఫూర్తిగా న్యాయం జరుగుతుందో లేదోనని భావించి తాము ఈ దశలో వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. కాగా వారం రోజుల క్రితం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అఖిల పక్షం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అఖిల పక్షంతో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం జరుగదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో అఖిల పక్షం నాయకులు ఆయన వ్యాఖ్యలను ఖండించారు. న్యాయం జరగాలని వారు ఆకాక్షించినప్పటికీ వసూలు చేసిన వారు డబ్బులు రిటర్న్ చేయడానికి సహసం చేయకపోవడంతో నిస్సహాయులుగా మిగిలారు. ఇంత కంటే ఎక్కువ వసూలు చేయలేమని నిర్ణయానికి వచ్చినట్లు అర్థమవుతుంది. అలాగే ఇందులో ఒక సైలెంట్ పైరవీకారునిగా పని చేసిన రామగుండం కార్పొరేటర్ పెంట రాజేష్ చాకచక్యంగా తన సమస్యను పరిష్కరించుకున్నాడు. ఎంత మంది వద్ద వసూలు చేసుకున్నాడో తెలియదు కానీ 28 మంది బాధితుల సమస్యను పరిష్కరించినట్లు అఖిల పక్షం కమిటీ నాయకులు ప్రకటించారు. అలాగే 70 నుంచి 80 మంది ఇలాంటి బ్రోకర్లు ఉన్నారని, వారందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వసూలు చేసిన డబ్బును బాధితులకు వాపస్ చేస్తే కొంత వరకు బాధితులకు న్యాయం జరుగుతుందని పలువురు భావిస్తున్నారు. 17 మందికి మాత్రమే వీరు డబ్బులు పంపిణీ చేయడం పట్ల ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 17 మందిని కొంత ఊరట లభించగా, 28 మంది పరిష్కారం అయినట్లు పెంట రాజేష్ ప్రకటించారు. దాదాపు 300 మంది సమస్య అలాగే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఈ సమస్యను ఎవరు పరిష్కరిస్తారా అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏది ఏమైనా ఈ సమస్య జఠిలం చేయకుండా ఎంఐఎం పార్టీ సిబిఐచే విచారణ చేయించాలని రాష్ట్ర హోం మంత్రికి లేఖ రాయడం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ బాధితులకు ఒకేసారి సెటిల్‌మెంట్ చేయడం ప్రకటన ద్వారా కోరడం ఇవన్ని పరిణామాలు విజృంభించకముందే అధికారులు చొరవ తీసుకుంటే సమస్య శాంతియుతంగా పరిష్కారం జరుతుందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు.

# కార్మికుల్లో సంబురాలు

**- మాట నిలబెట్టుకున్న యూనియన్ - బోనస్ చెల్లించిన యాజమాన్యం**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం దీపావళి బోనస్‌పై ఇచ్చిన తన మాటను నిలబెట్టుకుంది. గత వారం రోజుల క్రితం యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు ఈ నెల 28న బోనస్ చెల్లిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం సాయంత్రం కార్మికుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమా అయ్యాయి. యాజమాన్యం శుక్రవారం సాయంత్రం ప్రతి కార్మికుని ఖాతాల్లో 43,550 రూపాయలను జమా చేసింది. ఒక వైపు కంపెనీ ఆర్థిక పరిస్థితి ఆటు, పోట్లను ఎదుర్కొంటున్న ఈ దశలో యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి తనదైన ఓర్పు, నేర్పుతో యాజమాన్యంను ఒప్పించి ప్రతి కార్మికునికి బోనస్ అందే విధంగా చర్యలు తీసుకోవడం పట్ల సంబురాలు వ్యక్తం అవుతున్నాయి. బోనస్ చర్చల అనంతరం కంపెనీకి చెందిన ఒక ఉన్నతాధికారి స్థాన కలగడంతో కార్మికుల్లో బోనస్‌పై కొంత అయోమయం నెలకొంది. కానీ అటు యూనియన్, ఇటు యాజమాన్యం రెండు కూడా పరస్పర అంగీకారంతో కార్మికులకు బోనస్‌ను చెల్లించేందుకు దోహద పడ్డాయి. కేశోరాం కార్మికులకు బోనస్ అనేది ప్రధానమైనటువంటి డిమాండ్. అటువంటి డిమాండ్‌ను ఇచ్చిన మాట ప్రకారం యూనియన్ సాధించి పెట్టడం పట్ల కార్మికులు శుక్రవారం సాయంత్రం స్వీట్లు పంచుకున్నారు. బయ్యపు మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచారు. ఇటీవలనే యూనియన్ కార్మికులకు సంబంధించినటువంటి స్వీట్లను కూడా పంపిణీ చేయడం జరిగింది. యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డికి బోనస్ ఇప్పించడం విజయంగా భావించవచ్చు. యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, ఇతర కార్మిక నాయకులు యాజమాన్యం సహకారం, తోడ్పాటు పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# తక్కువ ప్రీమియం...ఎక్కువ ప్రయోజనం

**- తపాలశాఖలో కొత్తభీమా పథకం - రూ.399తో రూ.10లక్షల భీమా**



**మానకొండూర్, ప్రభాతవార్త:** తపాలశాఖలో తక్కువ ప్రీమియం..ఎక్కువ ప్రయోజనం చేసే సరికొత్త భీమా పథకాన్ని అమలు చేసి ప్రతి పల్లెల్లో ప్రజలకు తపాలశాఖ సేవలపై అవగాహన కల్పిస్తూ, తపాలలో భీమా కుటుంబానికి ధీమా ప్రజలు ప్రతిఒక్కరు ప్రీమియం చేసుకోవాలని తపాల సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం మానకొండూర్ మండలం వెల్ది గ్రామంలో బస్టాండ్ చౌరస్తాలో తపాలశాఖ ఆధ్వర్యంలో కొత్తపథకం రూ.399తో 10లక్షల భీమా నూతన పథకంపై ప్రజలు అవగాహన కల్పిస్తూ గ్రామంలో 110మందికి ప్రీమియం చేపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ పాల్గొని భీమా పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రూ.399తో రూ.10లక్షల భీమా ను తపాల శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు భీమా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీపీబి మేనేజర్ రాకేష్, మల్లేశం, డీపీఎం రామస్వామి, రెవెల్లి బిపిఎం విష్ణువర్ధన్, వంశీరాజ్‌కుమార్, గ్రామ నాయకులు పెంచాల కిషన్‌రావు, కోల వీరేశం, గోపాల్, నాంపల్లి, చంద్రయ్య, రాజయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెరిగాయి

మొదటి పేజీ తరువాయి...



శుక్రవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ డెలివరీలు చేయడం జరిగిందని, ఆగస్టు వరకు ప్రతి నెల సరాసరి 113 వరకు ప్రసవాలు చేస్తుండగా, సెప్టెబర్‌లో 180, అక్టోబర్ నెల 28 వరకు 210 చేసినట్లు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించడం, దానికి తోడు వైద్య సిబ్బంది కృషి, సేవలు అందించడంతో ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకంతో ప్రజలె ఎక్కువగా వస్తున్నారని, ఇదే విధంగా భవిష్యత్‌లో నమ్మకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు చూరగొనాలని, మాతా, శిశు ఆరోగ్యంపై, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తదితరులున్నారు.

# సీపీ చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రం

**- సమర్థవంతమైన అడ్మినిస్ట్రేషన్‌కు జిల్లా స్థాయిలో గుర్తింపు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్ సమర్థవంతమైన అడ్మినిస్ట్రేషన్ నిర్వహిస్తున్నందులకు ప్రభుత్వం వారి సేవల్ని జిల్లా స్థాయిలో గుర్తించి ప్రశంసా పత్రంతో సత్కరించినట్లు పోలీస్ శాఖ తెలిపింది. శుక్రవారం రోజున కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ చేతుల మీదుగా ఇట్టి ప్రశంసా పత్రం అందుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో తనతో పాటు పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్స్ ఇద్దరు సీహెచ్ తిరుపతి, డి శ్రీనివాస్‌రెడ్డిలకు కోర్టు విధులు సమర్థవంతంగా నిర్వహించినందుకు ప్రశంసా పత్రాలను అందుకున్నారని తెలిపారు. ఈ ప్రశంసా పత్రాలతో తమపై మరింత బాధ్యత శాఖపరంగా పెరిగిందని ఎస్సై అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా వచ్చిన సంవత్సర కాలంలోనే ఎస్సై దాస సుధాకర్ తనదైన శైలిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ జిల్లా ఉన్నతాధికారులతో గుడ్ అడ్మినిస్ట్రేషన్ అని ముద్రపడిన తీరుపట్ల మండల ప్రజలు అభినందన వ్యక్తం చేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టణ అభివృద్ధే లక్ష్యం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

**- అక్టోబర్-2022 మాసము సర్వసభ్య సమావేశం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం నాడున పురపాలక అధ్యక్షురాలు డా.భోగ శ్రావణిప్రవీణ్ అధ్యక్షతన అక్టోబర్–2022 మాసము కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో గతంలో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలిపారు. ఇట్టి సమావేశంలో (02) ఎజెండా పొందుపరచగా, సెప్టెంబర్–2022 మాసము యొక్క ఆదాయ వ్యయములు, పట్టణమునకు త్రాగునీటి సరఫరా చేయు ఫిల్టర్ బెడ్స్ నుండి కొత్త బస్సు స్టాండ్ వాటర్ ట్యాంక్ చేయుటకు గాను కౌన్సిల్ ఆమోదించడం జరిగిందని తెలిపారు. పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను అధ్యక్షులు వారి దృష్టికి తీసుకొని రాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. కౌన్సిలర్లు వారి వార్డుల్లోని పాత ఆస్తిపన్ను బకాయి ఉన్న వారికి వన్‌టైం సెటిల్మెంట్ స్కీం కింద వడ్డీపై 90% మాఫీ కలదని, ఇట్టి అవకాశం వినియోగించుకునేటట్లు వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇట్టి అవకాశం ఈ మాసం చివరి వరకు మాత్రమే కలదని తెలియజేస్తూ, పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరినారు. ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ జి.గంగాధర్, కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఇంజనీయర్ జి.రాజేశ్వర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు జి.శరన్‌తేజ, ఎం.అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె యెల్లం జెఏఓ గణేష్, టిపిఓ ప్రవీణ్, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడబిడ్డలకు ఆసరా సర్కార్ కళ్యాణలక్ష్మి

## - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు ప్రభాతవార్త:

పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం కొండంత ఆసరా అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన 55 మంది లబ్దిదారులకు 55,06,380 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని అన్నారు. 2014 ముందు ఆడ పిల్లల పెళ్లి చేయాలంటే ఆడబిడ్డల తల్లిదండ్రులు



అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక లక్ష నూట పదహారు రూపాయాలను అడబిడ్డలకు చెక్కుల రూపంలో నేరుగా అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనా లాంటి సంక్షోభంలో కూడా ముఖ్య మంత్రి కెసిఆర్ సంక్షేమానికే పెద్దమీట వేశారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి కవిత, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్ విండో చైర్మెన్ మురళి కృష్ణరెడ్డి, టిఆర్ఎస్పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ క్రిష్ణారెడ్డి, ఎంపిడిఒ మల్హోత్ర తహ సీల్దార్ రాజ్కుమార్, సర్పంచ్లు, ఎంపటిసిలు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిజెవైఎంల ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

మెట్పల్లి / ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త

పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి, బిజెవైఎం శ్రేణులు శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్బంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ బిజెపి నీతి నిజాయితీ ఆదర్శవంతమైన పాలనను దేశానికి అందిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలుకి సంబంధించి ప్రగతిభవన్ కేంద్రంగా డ్రామాకు తెరలేపిన కెసిఆర్ భారతీయ జనతా పార్టీని బదనం చేశాడాన్నారు. కెసిఆర్, కెటిఆర్లకు దమ్ముంటే ఇది డ్రామా కాదు నిజం అని నిరూపించుకోవాలని మీరు ఎన్ని డ్రామాలు అడినా మీరు చూపెట్టిన ఎమ్మెల్యేల నెత్తిమీద రూపాయి పెట్టి అమ్మకానికి పెట్టిన ఎవరూ అర్ధరూపాయికి కూడా కొనలేని పరిస్థితి ఉందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బిజెపిని బదనం చేయాలని మీకు సంబంధించిన కొంతమంది వ్యక్తులను తీసుకవచ్చి వాళ్ళు ఢిల్లీ కేంద్రంగా వచ్చారాని అసత్యం చెప్పి వచ్చినవాళ్ళను బిజెపి పంపిందని ప్రచారం చేయడం సిగ్గుచేటని మీకు దమ్ముంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యదాద్రి శ్రీలక్ష్మినృసింహస్వామి సాక్షిగా ప్రమాణం చేయమని సవాల్ విసిరితే ఇంతవరకు స్పందించ లేదన్నారు. ప్రగతి భవన్లో గత నాలుగురోజుల సిసి పుటేజ్లను, అక్కడ దొరికిన ఎమ్మెల్యే కాల్ రికార్డులను



బయటపెట్టాలని న్యాయవిచారణ చేపట్టాలని మా నాయకుడు డిమాండ్ చేశారాని దానికి సిద్దమై వెంటనే సవాల్ స్వీక రించాలని కోరారు. కెసిఆర్ పతనం మొద లైందని కొడుకు కెటిఆర్ను సిఎం చేయలేకపో తున్నాననే బాధతో ఇలా ప్రవర్తిస్తున్నారాని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మనుగడ లేదని, మీ కుటుంబం మీరు ఎన్ని కుట్రలు చేసినా టిఆర్ఎస్ ఫ్రభుత్వం గద్దె దిగక తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, మిట్టపల్లి సాయికుమార్, యాదగిరిబాబు, రాజ్పాల్రెడ్డి, శ్రీరాం, బొడ్ల నాగేష్, శివ, బత్తుల శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, కలికోట శ్రీకాంత్, తోకల సత్యనారాయణ, పసునూరి ఆనంద్, వరలక్ష్మి, సునంద, సునీత, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలు, ఉడుతరాజు, మారుతి, వేణు, మాలెపు శ్రీను, శ్రీనివాస్, బైన మహేష్, పొట్టి మల్లేష్, ముద్దం నరేష్, అంగాల నవీన్, బాస సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను నిషేధించాలని పట్టుబట్టిన సర్పంచులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న బెల్టు షాపులు నిషేధించాలి



మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ముక్తకంఠంతో పట్టుబట్టి ఎక్సైజ్ ఎస్సైని నిలదీశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో వందలాది బెల్డ్ షాపులు ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్నాయని మీరేం చేస్తున్నారని ఎక్సైజ్ ఎస్సైని సర్పంచులు నిలదీశారు. సర్పంచ్ ఒరుగంటి కొమురయ్య మాట్లాడుతూ లెక్కలేనన్ని బెల్డ్ షాపులు నడుస్తున్న మాములు తీసుకొని షాపులను నిర్మూలించడంలో ఎక్సైజ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రశ్నించగా ఎక్సైజ్ ఎస్సై నీకు తీర్మానం ఇచ్చే ధైర్యం ఉందా అని సర్పంచ్ని ప్రశ్నాంచాడు. దీనితో సర్పంచ్ల ందరూ లేచి గ్రామ పంచాయతీలలో తీర్మానం చేసి ఇస్తాము బెల్ట్ షాపులు నడవకుండా మీరు ఆపగలరా అంటూ ఎస్ఐపై సర్పంచ్లందరూ నిలదీశారు. మీ ఎక్సైజ్ ఉద్యోగులు మామూలు తీసుకుంటూ గ్రామాల్లో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులు పట్టించు కోవడంలేదని సర్పంచ్ని ప్రశ్నిస్తావా అంటూ ఎక్సైజ్ ఎస్సైపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సభలో తీర్మానం చేయాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తీర్మానం చేసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండలంలో కిష్టంపేట, మిర్జంపేట, మొట్లపల్లి గ్రామాల నుంచి ప్రభుత్వ ఇసుక రీచులను ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లారీలలో అధికంగా ఇసుక పోసి తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ గూడెపు జనార్ధన్రెడ్డి ఆరోపించారు. అధిక లోడుతో లారీలు పోవడం వల్ల రోడ్లు చెడిపోతున్నాయని సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని జనార్ధన్రెడ్డి ప్రశ్నించారు. రెవిన్యూ మైనింగ్ అధికారులు జరిమానా విధిస్తారు అన్నారు. ప్రభుత్వా




ఆసుపత్రిలో 108 వాహనంతో పాటు పోస్టుమార్టం గదిని ఏర్పాటు చేయాలని సర్పంచ్ తిరుపతిరెడ్డి కోరారు. అదేవిధంగా 30 పడకల ఆసుపత్రిని ఆరు పడ కలుగా ఎందుకు మార్చారు. వివరణ ఇవ్వాలని డాక్టర్ ప్రవీణ్కుమార్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఆరు పడకలయినా కూడా 30 పడకల ఆసుపత్రి లాగానే నిధులు వస్తున్నాయని సేవలు కూడా చేస్తున్నా మన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి ఆధ్వర్యంలో మండలం ఎంతో అభివృద్ధి చెందు తుంద న్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు మండలంలో ఎంతోమందికి లబ్ధిచేకూరాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ ఆచారి, తహసీల్దార్ అనుపమరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు
# ఎమ్మెల్యే భూమి పూజ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్రావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 23,97,434 రూపాయల విలువగల పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ప్రైవేటుపాఠశాలలో చదివే విద్యార్థులకంటే మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. గతంలో కంటే నేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బోజన వసతి కూడా ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత, ఎంఇఒ శ్రీనివాస్, హెచ్ఎం వేణు, పాఠశాల ఉపాధ్యాయులు ఎంపిటిసిలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర గోశాలలో గోమాత యజ్ఞం

తిమ్మాపూర్ ప్రభాతవార్త:



నమో మిషన్ వందే గోమాతరం అధ్వర్యంలో నిర్వహిస్తున్న గో నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం సరస్వతి స్వామీజీ అద్వర్యంలో గీతా మందిరం పూజారి చల్లూరి విష్ణుమూర్తి గోమాత యజనజం నిర్వహించారు. కార్యక్రమంలో పండితులు పురాణం మహేశ్వరశర్మ తమ అశీర్వదం అందించారు. సకల దేవతల నిలయం గోమాత అన్నారు. గోవును పూజిస్తే సర్వదేవతలను పూజించినట్టేనని పేర్కొన్నారు. గో నవరాత్రి కార్యక్రమంలో భాగంగా గో దీక్షలు స్వీకరించి గోమాతను పూజించడం ఎంతో పుణ్యమన్నారు. ఇలాంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మద్విరాజ్ ఆచారిని, నమో మిషన్ సభ్యులను అబినందించారు. కార్యాక్రమంలో దంపతులు గోమిత్ర డాక్టర్ వేణుకుమార్, కనపర్తి మురళి, శ్రీనివాస వేముల, విశ్వ హిందూ పరిషత్ గోరక్షక విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ శ్రీమాన్, మల్లికార్జున్ రెడ్డి, అనిల్కుమార్, ఆదిమల్ల విద్యాసాగర్, అంజనేయులు, నమో మిషన్ వందే గోమాతరం సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికలకు డిక్షనరీలు అందించిన జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త



తెలుకుంట కస్తూర్బా గాంధీ బాలికలకు శుక్రవారం జూలపల్లి జెడ్పిటిసి కేసీఆర్ సేవాదళం రాష్ట్రం ఉపాధ్యాక్షుడు బొద్దుల లక్ష్మణ్ 365 మంది విద్యార్థులకు డిక్షనరీలను అందించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ మోహమ్మద్ అమిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి అమరగుని శ్రీనివాస్గౌడ్, సర్పంచి సొల్లు పద్మ, ఎంపీటీసీ కత్తెర శ్రీనివాస్, ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం, టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంకెళ్ల లక్ష్మి నరసయ్యలతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. 365 మంది విద్యార్థులకు డిక్షనరీల అందించిన జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్కు ప్రిన్సిపల్ వర్ణ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కో కన్వీనర్ గసికంటి అరుణ్‌కు సన్మానం

రుద్రంగి, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ అట్రాసిటీ పరిరక్షణ సమితి కోకన్వీనర్‌గా ఇటీవల ఎన్నికైన గసికంటి అరుణ్ కుమార్‌ను జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు దుబ్బాక గంగాధర్ శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం అరుణ్ మాట్లాడుతూ తనను సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో జాతీయ అట్రాసిటి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల, గ్రామ కమిటీలు వేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ యాక్ట్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారి కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీలపై భారీ కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీలను వేరుచేసి రిజర్వేషన్లను అట్రాసిటీ యాక్ట్‌ను తొలగించాలని అగ్ర వర్ణాలు కుట్ర పన్నుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీలు ఐక్యం అయ్యే సమయం దగ్గరపడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సంతోష్, రాచకొండ అశోక్, తర్రె ఆనందం, చెటపెల్లి నితిన్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్ పంపిణీ చేశారు. మండలంలో 8 మందికి చెక్కులను అందజేశారు. అలాగే రామన్నపేట గ్రామానికి చెందిన పోతరాజు లచ్చయ్య గత మూడు సంవత్సరాల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా ఆరు లక్షల రూపాయలు విలువగల చెక్కును మృతుని భార్య అమృతకు అందజేశారు. జాతీయ విపత్తుల నిధుల నుండి ఆరు లక్షల రూపాయలు చెక్కు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, తహసీల్దార్ మజీద్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పొన్నాల శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, సర్పంచ్‌లు దుమ్మ ఆనంద్, లక్ష్మీనారాయణ, కరుణాకర్, గంగాదర్, ఎంపిటిసి సభ్యులు దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు బైరగోని రమేష్, నరేష్, ఏనుగుల శ్రీనివాస్, పోతరాజు నాగేష్, మొగిలి రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఐసిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల పరిరక్షణ సమావేశం జరిగింది. గ్రామంలో సర్పంచ్ న్యాత విజయ జార్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలల పరిరక్షణపై అవగాహన కల్పించారు. 0 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లల యొక్క సమస్యల గురించి చర్చించారు. బాల్య వివాహాలు అరికట్టాలని, పిల్లలపై అత్యాచారాలు, అక్రమ దత్తత, బిక్షాటన చేయు పిల్లల వివరాలపై చర్చించారు. ఏ విధమైన పిల్లల సమస్యలు ఉన్నా ఈ కమిటీ పరిష్కరించుకోవాలని, లేనిచో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా బాలల హక్కులను రక్షించడం, ఈ గ్రామాన్ని బాలల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కమిటీ యొక ్క ముఖ్య ఉద్దేశ్యం అని సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక పాటవాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ అంబాల దాసు, ఆశ కార్యకర్తలు రమణ, వసంత సిఎ కవిత తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం ఇష్టానుసారంగా పెట్రోల్, డీజీల్ ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోంది

**-- బైకులను తాళ్ళతో కట్టి లాగుతూ వినూత్న నిరసన**

**-- పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసిన గెల్లు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెనుభారం మోపుతుందని టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరల పెంపుకు నిరసనగా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బైకులను తాడులతో కట్టి లాగుతూ పెట్రోల్ బంక్‌ల వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేలను కొనే సంస్కృతి బిజెపి పార్టీకి లేదు

**- బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎమ్మెల్యేలను కొనే సంస్కృతి బిజెపి పార్టీకి లేదని బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో తెరాసా పార్టీ నాయకులు ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని బిజెపి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రగతి భవన్ బ్యానర్‌పైన 400 కోట్ల బడ్జెట్‌తో ఫామ్ హౌస్‌లో తీద్దాం అనుకున్న సినిమా తీరా బ్యాగులు ఓపెన్ చేసే సరికి అట్టర్ ఫ్లాఫ్ అయిందని తెలిపారు. ఫామ్‌హౌస్ తెరాసా పార్టీ వాళ్లది, ఎమ్మెల్యే వాళ్ల వాళ్లు, సమాచారం ఇచ్చిన వారు పార్టీకి చెందిన వారు కేవలం మునుగోడు బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుస్తారనే ముందస్తు సర్వేల భయంతోనే కెసిఆర్, కెటిఆర్‌లు ఈ ఫాం హౌస్ డ్రామాకు తెరలేపారని సురేష్ రెడ్డి తెలిపారు. ప్రజలే రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మోలుగురి రాజవీరు, మోరే మనోహర్, ఠాకూర్ క్రాంతి సిర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీధర్, మోసం శ్రీధర్, ఎన్‌డి తివారి, ఎల్లెంకి పోచాలు, వునుకొండ తిరుపతి తదితరులున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి ఘటనలో...

**- నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష**

తంగళపల్లి, ప్రభాతవార్త :

అతివేగంగా వాహనాన్ని నడిపి ఓ వ్యక్తి మృతికి కారణమైన ఒకరికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ సౌజన్య శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు 10 సెప్టెంబర్ 2015లో ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన తిప్పారపు స్వామి(42) జిల్లెళ్ళ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రాజేశం ఆటోని అతివేగంగా ఢీకొట్టడంతో మృతిచెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు రాజేశంపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్షులను ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సతీష్, సందీప్‌లు వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన గంగిపల్లి రంజీత్ (21) అనే యువకుడు శుక్రవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు ద్వారా తెలిసింది. ఈనెల 3న రంజీత్ మోటార్ బైక్‌పై మల్యాల నుండి మానాలలోని తన ఇంటికి వెళ్తుండగా బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. దీంతో విషమ పరిస్థితులతో తీవ్ర గాయాలైన రంజీత్‌ని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నారు. రంజీత్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం ఇటీవల చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ కూడా ప్రభుత్వం నుండి ఎల్ఓసి అందించారు. అయినప్పటికి పరిస్థితి మెరుగు పడక విషమించడంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ, బట్ట సంచుల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్



వాలంటీర్స్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై అవగాహన కొరకు 200 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరచడానికి ర్యాలీ నిర్వహించి అమర్ నగర్ చౌరస్తాలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి, అనంతరం బండారి కుంటలో నివసిస్తున్న స్థాని కులకు ఇంటింటికి వెళ్లి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించి బట్ట సంచులు అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, రాజిరెడ్డి, విభాగ్యతిపతులు డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్, సీనియర్ ఉపాధ్యాయులు రాజేందర్, చొప్పరి వంశీ తదితరులున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిక కుట్రలు పన్నిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిక కుట్రలు పన్నిన మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల కొంరయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత్ జోడో యాత్రకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజాపా, తెరాసా రెండు తోడు దొంగలేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మునుగోడుల కాంగ్రెస్ గెలుపుతో బిజెపి, తెరాసాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మ ణ్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పిఎస్. విజయ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజు తదితరులున్నారు.



## సమాచార హక్కు చట్టం పోరాట కమిటి జిల్లా ఇంచార్జీగా వంగ మహేష్ ఎన్నిక

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం పోరాట కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ఆర్టీఐ కార్యకర్త పెద్దపల్లి ఇంచార్జీగా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ నివాసి అయిన వంగ మహేష్‌ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం పోరాట కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా నరేష్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లా ఆర్టీఐ కమిటి సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం నియోజకవర్గం మండల పరిధిలోని గ్రామాల్లో ఆర్టీఐ శిక్షణ కార్యక్రమాలు విస్తరించడం ప్రజా సంక్షేమ చట్టాల గురించి ప్రతి ఒక్కరికి తెలియ జేయడానికి ముందుకు వస్తున్న ఆర్టీఐ కార్యకర్తలకు శుభాభినందనలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పోరాట కమిటి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం దరఖాస్తులు రాయడం ఎలా...? శిక్షణ ఆన్‌లైన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారంతో అత్యధిక ప్రజలను చేరుకుంటూ మీ ముందుకు వస్తున్న సమాచార హక్కు చట్టం పోరాట కమిటి ఆధ్వర్యంలో మీరు దరఖాస్తులు, ఫిర్యాదు చేసి ప్రజా ప్రయోజనాల దృష్ట్యాపనిచేస్తున్న ఏకైక సంస్థ ఆర్టీఐ 2005 సమాచార హక్కు చట్ట పోరాట కమిటి ఆధ్వర్యంలో మీకు సభ్యులుగా చేరండి... సామాన్యుల కోసం పోరాడే అక్షర సైన్యంలో మీరు చేరండి అని పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఇంచార్జీ వంగ మహేష్ మాట్లాడుతూ.... సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి... అని తెలియని వారికి ముందుగా జనలలోకి వెళ్ళి కార్యకర్తలుగా అందరూ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఇంచార్జీగా నియమించినందుకు కృషి చేసిన స్టేట్ ఆర్టీఐ అధ్యక్షులు కట్ట నరేష్ నాయక్, సెంట్రల్ ఉమెన్ కమీషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మాగాణి రాజేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆలస్యంగా వరి సాగు చేసిన రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

వానకాలం సీజన్‌లో ఆలస్యంగా వరి సాగు చేసిన రైతులు తమ పంటలను పలు రకాల తెగుళ్ళ బారి నుండి రక్షించుకునేందుకు సస్యరక్షణ చర్యలను చేపట్టాలని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో పలువురి రైతుల వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరి నాట్లు ఆలస్యంగా వేసిన రైతులకు చెందిన పొలాలలో పలు రకాల తెగుళ్ళు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. వరికి సొకుతున్న కాండం తలుచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సస్యరక్షణ చర్యలో భాగంగా కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి లేదా క్లోరంతా నీలిప్రోలు లీటర్ నీటి లో కలిపి ఉదయం సమయంలో పిచికారి చేయాలని సూచించారు. అలాగే సుడిదోమ ఆశించినట్లయితే 120 గ్రాములు లేదా డైనోటెఫ్యూరానన్ 8 గ్రాములు ఎకరానికి వరికి మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ జీ. శ్రీనివాస్, డాక్టర్ బి. శ్రీనివాస్, ప్లాంటు బ్రీడింగ్ డాక్టర్ రజనీకాంత్, ఆగ్రహారం లిస్టు రాజేంద్రప్రసాద్, ప్లాంట్ పెథలాజీ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఈవో కారుణ్య కుమార్, రైతులు తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, బాపు రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.



## వరంగల్ - కరీంనగర్ రహదారిపై సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

<u>శంకరపట్నం, ప్రభాత వార్త:</u>

శంకరపట్నం మండలంలోని కరీంనగర్ - వరంగల్ రహదారిపై బిజెపి నాయకుడు ఓరం జయచంద్ర మండల అధ్యక్షులు చల్లా ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఓరం జయచంద్ర మాట్లాడుతూ.... మునుగోడు ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఓడిపోతామని బిజెపి పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఏనుగుల అనిల్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, మండల శాఖ ఉపాధ్యక్షుడు కాంతల రాజిరెడ్డి, మంద శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వెంకట లక్ష్మి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జగ్గారెడ్డి, ఉపాధ్యక్షులు రెడ్డి రమణా రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు కనకం సాగర్, బిజెవైఎం మండల అధ్యక్షులు బొడిగే నరేష్, ఉపాధ్యక్షులు బొజ్జ సాయిలు, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, చింతరెడ్డి రాజిరెడ్డి, కరణం సమ్మిరెడ్డి, కేశవని అశోక్, నాయకులు పల్లె శివారెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**పంపిణీ చేసిన టిఆర్ఎస్వీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

టిఆర్ఎస్వీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ బస్టాండ్ బొమ్మల గుడి సమీపంలో రెక్కాడితే గాని డొక్కాడని నిరాశ్రయులైన నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము నరేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో చలితీవ్రత పెరిగిందని, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయన్నారు. ఇంట్లో ఉంటున్న మనమే చలికి తట్టుకోలేక పోతున్నామని, రోడ్డుపై నివసిస్తూ రైల్వేస్టేషన్ ఫ్లాట్‌ఫామ్ పైన నిద్రిస్తున్న పేదలు చలికి తట్టుకోలేక పోతున్నారని, అందుకే టిఆర్ఎస్వీ ముందడుగేసి నిరాశ్రయులైన పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. టిఆర్ఎస్వీ ఎప్పుడు పేదల పక్షానే నిలుస్తుందని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ స్ఫూర్తితో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, రోహిత్, హరీష్, శ్రీనివాస్, కౌశిక్, అఖిల్, సల్మాన్, రాజు, చందు, సాయి కృష్ణ, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్‌లో అధిక లోడును నియంత్రించాలని తహశీల్దార్‌కు వినతి

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... ఓదెల మండల పరిధిలో గల మానేరు వాగులో ఇసుక రీచ్‌ల నుండి లారీలలో అధిక లోడ్‌తో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని అధిక లోడుతో వెళ్తున్న సందర్భంగా రోడ్డు మొత్తం ధ్వంసమై ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు ఇసుక రీచ్‌లో దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధిక లోడును నియంత్రించాలని మండలంలోని అని రోడ్డులు బాగు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య పాల్గొన్నారు.




## హుండీలో జారిపడ్డ సెల్‌ఫోన్‌ని భక్తురాలికి అందించిన ఏఎస్ఐ

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని హుండీలో కానుకలు వేస్తుండగా చేతి నుండి జారిపడ్డ భక్తురాలు సెల్‌ఫోన్‌ని మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ భక్తురాలు ప్రవళిక కు అందజేశారు. గత జూన్ 26న కొండగట్టుకు కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన సిద్ధిపేట ప్రవళిక అనే భక్తురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు అంజన్న దర్శనం చేసుకుని హుండీలో కానుకలు వేస్తున్న సమయంలో తన సెల్‌ఫోన్ చేతి నుండి జారీ హుండీలో పడింది. దీంతో భక్తురాలు ఈ విషయమై పోలీసులకు అప్పట్లో ఫిర్యాదు చేసింది. కాగా ఇటీవల కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు సందర్భంగా సదరు భక్తురాలి సుమారు 22వేల విలువ గల వివో కంపెనీ సెల్‌ఫోన్ లభించడంతో ఆలయ ఈవో వెంకటేష్ స్థానిక అవుట్ పోస్ట్ ఎస్ఐ శ్రీనివాస్‌కి అప్పగించారు. దీంతో ఏఎస్ఐ శ్రీనివాస్ సదరు సెల్‌ఫోన్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు విచారణ చేపట్టిన అనంతరం భక్తురాలు ప్రవళికకు అప్పగించారు.




## అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**-- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీధర్**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని



గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీధర్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ గ్రామంలో హోంమంత్రి మహముద్ ఆలీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం చౌటుప్పల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ స్రవంతిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన పూదరి శివ కుమార్ గౌడ్

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి, తెలుగింటి ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూదరి శివకుమార్ ఓటర్లను అభ్యర్ధించారు. ఆయన మునుగోడు నియోజకవర్గంలోని రాతుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పాల్వాయి స్రవంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి ఆడబిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించి అక్కున చేర్చుకుని చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త



దుప్పట్లను అందజేస్తున్న ఎస్పీ



పాల్గొన్న ఆదివాసులు

# ఆదివాసీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి

★ జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదివాసీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్నూర్ మండలంలోని ఎంపెల్లి తండా కోలాంగూడా గ్రామంలో నార్నూర్ పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీ సంప్రదాయాల నడుమ జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు.

త్వరలో నిర్వహించబోయే మెడికల్ క్యాంపును అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నార్నూర్ సీఐ ప్రేమ్‌కుమార్, గాదిగూడ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్,సర్పంచ్ కనక ప్రభాకర్ పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా న్యూహౌసింగ్ బోర్డు జోన్1లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్థానిక కౌన్సిలర్ పవన్ నాయక్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. బస్తీ దవాఖానాతో పాటు పెద్ద డ్రైనేజీ పనులను పరిశీలించి, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కుమ్మరివాడలోని బేతాళ చర్చిలో గ్రాస్ కట్టింగ్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రగతి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. పట్టణ ప్రజలకు మౌలిక వసతులను కల్పిస్తూ దశల వారీగా పనులను పూర్తి చేస్తూ రావడం జరుగుతుందన్నారు. లోతట్టు ఏరియాలలో సైతం పెద్ద డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడమే కాకుండా బీటీ రోడ్డు సీసీ రోడ్డు మంజూరు చేసుకొని సమస్య రహిత వార్డులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వాడు కౌనసర్ వపన్‌నాయక్, వార్డు ప్రెసిడెంట్ రుక్మరెడ్డి, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

## నిర్మల్ డిగ్రీ కళాశాలలో మిసాల్ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రిన్సిపాల్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం, ఒయాసిస్ వ్యాలీ, గుజరాత్ నిర్వాహకుల సమన్వయంతో ప్రభుత్వం విద్యార్థుల కోసం మిసాల్ ప్రాజెక్టును శుక్రవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్.జె.భీమారావు కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎడ్యుకేషన్, ఒయాసిస్ వ్యాలీ నిర్వాహకుల సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మూడు దశల ఎంపిక తర్వాత శిక్షణ ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఆర్.నాగేశ్వర్, సరితారాణి, పిజి రెడ్డి, డా.శంకర్, శ్రీహరి, ఆఫీన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

★ ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం జందాపూర్‌కు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కును కూడా అందజేశారు. అనంతరం చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగురామన్న కృషితో ఆదిలాబాద్ నియోజకవర్గంలో కళ్యాణిలక్ష్మి, షాదీముబారక్ 11,734 మంది లబ్దిదారులను గుర్తించి చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, డయాలసిస్ సంబంధిత వారిని గుర్తించి 32,448 మందికి పెన్షన్లను అందించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం పరిశ్రమలు అమ్ముకోవడం, ఎమ్మెల్యేలపై బేరాలు చేయడం తప్ప ప్రజా సంక్షేమానికి ఉపయోగం చేయడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, కౌన్సిలర్ రామ్‌కుమార్, ధమ్మపాల్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## బాసర అమ్మవారి సేవా టికెట్ల ధరల పెరుగుదల

బాసర, ప్రభాతవార్త



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో అమ్మవారి సేవా టిక్కెట్లు తెలంగాణ ఎండోమెంట్‌శాఖ ఆదేశాల ద్వారా పెంచుతున్నామని దేవాలయ అధికారులు తెలిపారు. అమ్మవారి రుద్రాబిషేకం రూ. 200 నుండి రూ. 300గాను, అక్షరాభ్యాం రూ. 100 నుండి రూ. 150 గాను, ప్రత్యేక కుంకుమార్చన రూ. 150 నుండి రూ. 200గాను, నిత్య చండీహోమం రూ. 1116 నుండి రూ. 1600, అన్న ప్రసాదం రూ. 100 నుండి రూ. 150కి పెంచారు. ఆలయ అభివృద్ధి కొరకు ఆలయ ఎండోమెంట్ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం అమ్మవారి సేవా టిక్కెట్ల ధరలు పెంచామని ఆలయ పీఆరో నారాయణ తెలిపారు.



## మునుగోడులో బీజేపీ ఇంటింటా ప్రచారం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాయల శంకర్ మునుగోడు ఉప ఎన్నికలలో నాంపల్లి మండలంలోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నరేంద్ర మోడీ పాలననను ప్రజా ఉపయోకర పథకాలన గురించి వివరిస్తూ బీజేపీ కమలం గుర్తుకు ఓటేసి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామంలో బీజేపీకి విశేషస్పందన లభిస్తుందని పేర్కొన్నారు.



## కుమారిలో ఆర్ఓఎఫ్ఆర్ సర్వే

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుమారి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్ఓఎఫ్ఆర్ సర్వేను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన గజిలి, గాంధారి, కుమారి గ్రామాల ఆర్ఓఎఫ్ఆర్ లిస్టు ప్రకారం సర్వే చేపట్టారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎఫ్ఆర్‌సి చైర్మన్ భోజన్న, సెక్రటరీ మేడిపట్ల లింగన్న, ఎఫ్ఎస్ఓ సంధ్యారాణి, వీఆర్ఏ రాజారాం, నాందేవ్ పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన అధికారులు

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని వాంకిడి జిల్లా పరిషత్ పాఠశాలను ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో ఆహార నియమాలను మెనూ ప్రకారం వండుతున్నారా లేదా అని వంటశాలను పరిశీలించారు. అక్కడ ఉన్న విద్యార్థులను భోజన వసతుల గురించి సంవత్సర ఉత్తీర్ణత శాతం గురించి ప్రధానోపాధ్యాయుడు శ్యాంరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్యామ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**★ గడువులోగా నిర్మాణం పనులు పూర్తి చేయాలి ★ మెనూ ప్రకారం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలన**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సారంగాపూర్ మండలం చించోలి బి, గోపాల్‌పేట్, మామడ మండలంలోని పొన్కల్, లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్, కమల్‌కోటలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా పాలనాధికారి ముషారఫ్ పారూఖీ అలీ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నిర్మాణం పనులను, మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పాలనాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలని, విద్యార్థుల సౌకర్యం కోసం అదనపు గదులు, వంటశాల, భోజనశాల నిర్మాణంతో పాటు పాఠశాల ప్రహారీగోడ నిర్మాణం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి పనులపై పర్యవేక్షిస్తూ నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతను పాటిస్తూ త్వరగా పూర్తిచేసే దశలో అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు భోజన సమయంలో శుభ్రత పాటించేలా చూడాలన్నారు. ప్రతీ విద్యార్థి చదవడం, వ్రాయడం, కూడికలు, తీసివేతలు వంటి లెక్కలు చేయడంలో విషయ పరిజ్ఞానం సముపార్జించుటలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వర్గం సమర్థవంతంగా అమలు చేయాలని హితవుపలికారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో సులభతరంగా పాఠ్యాంశాలు బోధిస్తూ ప్రణాళికబద్ధంగా బేసిక్స్ మాథ్స్‌పై పట్టు సాధించేలా చూడాలని కోరారు. అధ్యాపకులు తమ బాధ్యతగా 1 నుంచి 5వ తరగతి ప్రాథమిక స్థాయిలో పిల్లల్లో కనీస అభ్యసనలో వందశాతం ప్రావీణ్యులయ్యేలా చూడాలని అన్నారు. మ్యాథ్స్, సైన్స్ వంటి బేసిక్ పాఠ్యాంశాలను ప్రయోగరూపంలో చెప్పాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి జిల్లాను మొదటిస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తుకారాం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి, ఎంఆర్‌వోలు, ఎంపిడివోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృంధం, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



## ఆటో బోల్తా.. తప్పిన ప్రమాదం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణరెడ్డి మార్కెట్‌లో శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టింది. స్థానిక ప్రయాణ ప్రాంగణం నుంచి ఆటోలో అధికలోడ్‌తో సామాన్లను దుకాణానికి తీసుకెళ్తున్న సమయంలో పల్టీ కొట్టింది. డ్రైవర్ ఆటోలో ఉండిపోయాడు. వెంటనే స్థానికులు ఆటోలో నుంచి సామాన్లు బయటకు తీయడంతో డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నాడు. ఆటో పల్టీ కొట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## కోటి దీపోత్సవంను సక్సెస్ చేయండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసాలోని సుభద్రవాటిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈనెల 31న భారత్ దర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తులు సక్సెస్ చేయాలని భారత్ దర్శన్ జిల్లా అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుభద్రవాటిక శిశుమందిర్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామితో పాటు ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. దీపోత్సవంలో పాల్గొనే భక్తులు భారత్ దర్శన్ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కమిటీ సభ్యులు నిజాం వేణుగోపాల్, పెండప్ కాశీనాథ్, ప్రిన్సిపాల్ దేవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తా..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మిర్జాపూర్ పీఏసీఎస్ చైర్మెన్ ఆమెడ దేవేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పీఏసీఎస్ ఆఫీస్‌లో చైర్మెన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంధర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఎన్నికల అధికారి శ్రీనివాస్ నియామక పత్రం అందించారు. రైతులకు అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు. ఎరువులు, విత్తనాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని, రైతు అభివృద్ధికి పాటు పడుతానని చెప్పారు. వైస్ చైర్మెన్ సాయినాథ్, డైరెక్టర్లు చాకెటి సల్మన్న, వద్నం శ్రీనివాష్, చంద్రకాంత్, సీఈవో తానాజీ పటేల్, తదితరులు ఉన్నారు.



చైర్మెన్ దేవేంధర్‌రెడ్డికి నియామకపత్రం అందిస్తున్న ఆఫీసర్లు



## ఉపాధిహామీ పథకం పనులను వేగవంతం చేయాలి

లక్ష్మణచందా, ప్రభాతవార్త

2023–24 సంవత్సరానికి సంబంధించి ప్లానింగ్ గ్రామ సభ పీచర, వాడ్యల్, కనకపూర్ గ్రామ పంచాయతీలో పనుల ఎంపిక లేబర్ బడ్జెట్ ప్రణాళిక తయారు చేయుటకు గ్రామను శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఎంపీపీ అడ్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఆయాగ్రామ సర్పంచ్‌లు బుర్రి లతభూమేష్, అల్లా అలిత రాంరెడ్డి, సుక్కు రాజవ్వ ముత్తన్న, ఎంపీడీఓ శేఖర్, కోఆప్షన్ సభ్యులు, ఎంపీఓ నసిరొద్దీన్, ఏపీఓ ప్రమిల, టీఏలు, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏలు, ఉపాధిహామీ కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

బాసర, ప్రభాతవార్త



భైంసాలో ప్రభుత్వాసుపత్రి ముందు బీజేపి పట్టణ కమిటి ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. మనుగోడు ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపి కొనే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్న మాటలకు నిరసనగా భైంసా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొను అవసరం జాతీయ పార్టీ అయినటువంటి బీజేపికి లేదని మునుగోడులో ఓడిపోతారనే భయంతో అక్రమ రాజకీయాలు టీఆర్ఎస్ చేస్తోందని, ఖచ్చితంగా బీజేపి గెలుస్తుందని పట్టణ అధ్యక్షుడు యనుపోతుల మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు బాలాజీ సూత్రవే, తాలోడ్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీల పోరాటయోధుడు కొమురం సూరు

**- కొలం క్రాంతివీర్‌కు నివాళులర్పించిన శ్యాంనాయక్**

**- కొమ్రరం సూర్ విగ్రహ ఏర్పాటుకు హామీ**

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఆదివాసీల పోరాట యోధుడు కొమురం సూరు 25వ వర్ధంతి సందర్భంగా పెంబి మండలంలోని వేణునగర్‌లో నిర్వహించిన వర్ధంతి సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆజ్మీర శ్యాంనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమురం సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభా వేదికలో మాట్లాడుతూ కొమురం సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. కొమురం సూరు ఆదివాసి గిరిజనులు పడుతున్న కష్టాలను చూసి వారు చదువుకుని చైతన్యవంతులు కావాలని ప్రభుత్వం కొలం పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఎంతో శ్రమించి సాధించారని, వారు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఆదివాసి కొలం క్రాంతి వీర్ బిరుదును ప్రకటించిందని తెలిపారు. అలాంటి గొప్ప మహనీయుల బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో బీజేపి నిర్మల్ జిల్లా నాయకులు

బాసర, ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ జిల్లా భాజపా అధ్యక్షుడు పడగంటి రమాదేవి పాల్గొన్నారు నియోజకవర్గంలోని నారాయణపూర్‌లో ఇంటింటికి కరపత్రాలను అందిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈవీఎం యంత్రం నమూనాను చూపుతూ కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఆమెతో పాటు మునుగోడు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలి

**- డీజీపి మహేందర్‌రెడ్డి**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ప్రజలకు భద్రత కల్పించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని రాష్ట్ర డీజీపి మహేందర్‌రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో డిజిపి అన్ని జిల్లా ఎస్పీలతో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిషేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబర్చాలని, పోలీసు సిబ్బంది ప్రజలకు ఎళ్లవేళాల అందుబాటులో ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత వరకు పరిష్కరించే విధంగా కృషిచేయాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పాటించాలని పలు సూచనలు చేశారు.




రాష్ట్రంలో అన్ని జిల్లాల కన్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణ, పనితీరు మెరుగుపడిందని కొనియాడారు. మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యానికి పాల్పడే వారికి త్వరితగతిన చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సురేష్‌కుమార్, ఏఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఏఎస్పి ఏఆర్ భీంరావు, డీఎస్పిలు కరుణాకర్, శ్రీనివాస్, నాగేందర్, సీఐలు, ఎస్ఐలు, ఐటికోర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపోందించాలి

**- ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధాకారి ఎస్ రాము**



తిర్యాని,ప్రభాతవార్త

విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపోందించాలని ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎస్ రాము ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మండల పరిషత్ పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై శుక్రవారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ కాంప్లేక్స్‌లో మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్ రాము మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా పాఠ్యప్రణాళికలతో పాటు బోధనోపకరణాలతో విద్యాబోధన జరుగాలన్నారు. విద్యార్థుల యొక్క ప్రగతిని ఆగస్టు, సెప్టేంబర్, అక్టోబర్ నెలల వారిగా స్టుడెంట్ ట్రాకర్ యాప్‌లో నిర్ణిత సమయంలోపల అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యాబోధన అర్థవంతమైనదిగా జరగాలని దీనికోసం అవసరమయ్యే బోధనోపకరణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ అన్ని సామర్థ్యాలను సాధించే దిశగా విద్యాబోధన జరుగాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం క్లస్టర్ నోడల్ అధికారి జె శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను అహ్లాదకరమైన వాతవరణంలో విద్యాబోధన చేయడం ద్వారా వారి అభ్యసన అర్థవంతంగా సాగుతుందన్నారు. దీని కోసం ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆశించిన సామర్థ్యాలను పెంపోందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. కాగా పాఠశాలల్లోని విద్యార్థుల ప్రగతిని పాఠశాలల వారిగా సమీక్షించారు. అనంతరం గంభీరావుపేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అనూష, కోలాంగూడ ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సనీల్‌లు బోధనోపకరణాలను ఉపయోగిస్తూ నమూన పాఠ్యప్రణాళికలతో బోధించిన తీరుపట్ల అందరూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గోన్నారు.

# అధికారులు పనితీరుపై సభ్యుల ఆగ్రహం

**- చింతలమానేపల్లి మండల సర్వసభ్య సమావేశం**



చింతలమానేపల్లి,ప్రభాతవార్త

అధికారుల పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు తమ నివేదికలు చదివి సభలో వినిపిస్తుండగా పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమస్యలు పరిష్కారం ఆవడం లేదని సభ దృష్టికి తెచ్చారు. కర్జెల్లిలో ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని సర్పంచ్ చౌదరి నానయ్య సభ దృష్టికి తీసుకురాగా, మిషన్ భగీరథ ఏఈ స్పందిస్తు అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని సరఫఱా చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి మాట్లాడుతూ అధికారులు ఏ కార్యక్రమం చేసినా తమకు సమాచారం ఇవ్వడం లేదని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే పాఠశ్శాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందడం లేదని ఎంఈఓ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న చోట ఉపాధ్యాయులు ఉంటున్నారని, విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులు ఉండడం లేదని మండలంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా ఉందని పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిస్కారం కోసం కృషిచేయాలని ఎంపీపీ నానయ్య ఎంఈఓ దృష్టికి తీసుకురాగా, సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని ఎంఈఓ సమాధానమిచ్చారు. అలాగే మండలంలోని అధికారులు సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి కోసం కృషిచేయాలని ఎంపీపీ కోరారు. అధికారులు తమ తమ నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపీడీఓ మహేందర్, వైస్ ఎంపీపీ మనోజిత్, కోఆప్షన్ మెంబర్ నాజీమ్ హుస్సేన్, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటిసిలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ



నిర్మల్‌రూరల్, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా మండలం దేగాం గ్రామంలోని ఊరు అవతల ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు చోరికి పాల్పడ్డారు. తల్లి ఆభరణాలను నిలువు దోపిడి చేశారు. రూ. 20 వేల నగదుతో పాటు 50 వేల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయారు. ఈ చారీ వ్యవహారం దేగాం ప్రాంతంలో సంచలనం కలిగింది. శుక్రవారం తెల్లవారు జామున గుడి తలుపులు తీద్దామని వచ్చిన పూజారి చోరీ జరిగిన విషయం గమనించి కంగారు పడ్డారు. గుడి పూజారి స్థానిక గ్రామ సర్పంచ్, ఆలయ కమిటి సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. భైంసా రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ కథకం ప్రకారం.. పెద్దమ్మ తల్లి ఆలయ పూజారి లలప్ప రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం వరకు పూజ కార్యక్రమాలు ముగించి గుడికి తాళ్ళాలు వేసి ఇంటికి వెళ్లారు. ఉదయం వచ్చి చూస్తే తాళాలు పగలగొట్టి ఉండటం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు వచ్చి పరిశీలించగా గుడి తలుపులు ద్వారం తాళాలు కోసి ఉన్నాయి. లోపల గర్భగుడి ద్వారం తాళం పగలగొట్టి దొంగ లోపలకు ప్రవేశించాడు. ముందుగా ఆలయంలో ఉన్న సీసీ కెమెరాలు పని చేయకుండా వైర్లు కట్ చేశాడు. ఆ తర్వాత తాళాలు పగల గొట్టాడు. బలమైన ఆయుధాలు ఉపయోగించి తాళాల గడియలను కోసివేశాడు. ఆ తర్వాత గర్భ గుడిలో ఉన్న సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ బాక్స్ పగల కొట్టి వెళ్లిపోయారు. బంగారు విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని, ఆలయం అధికారి ఫిర్యాదు చేశారు. భైంసా రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ రంగంలోకి దిగి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీంలను రంగంలోకి దించి చోరిలో ఎంత మంది పాల్గొన్నారనే దానిపై విచారిస్తున్నారు. ఇటీవల కాలంలో దాతలు లక్షలాది రూపాలయు ఖర్చుపెట్టి ఆలయ నిర్మాణం చేయడంతో పాటూ పూర్వ వైభవం తీసుకొచ్చారు. జనాలు కూడా బాగా వస్తున్నారు. దీంతో దొంగల చూపు ఆలయంపై పడింది. రెండు రోజులల పాటు ఆలయం వద్ద దొంగలు రెక్కీ నిర్వహించి చోరిచేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో రెండవసారి చోరీ జరగడం, దొంగలు త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. దొంగలను పట్టుకోవడానికి పోలీసులు గట్టి ప్రయత్నాలు చేయాలని జనాలు కోరుతున్నారు.

## మంచిర్యాల వార్త





# మహిళకు ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతున్న శ్యామల అనే మహిళకు రూ॥ 80 వేల ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ చెక్కును ఎస్‌బిఐ బజార్ ఏరియా బ్రాంచ్ మేనేజర్ జె. బుచ్చయ్య అందజేశారు. ఈ మేరకు బ్యాంక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్ బుచ్చయ్య మాట్లాడతుతూ.. శ్యామల స్వయం సహాయక సంఘం ద్వారా లోన్ తీసుకున్న సమయంలో హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నట్లు, అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు, వైద్య ఖర్చులకై ఎస్‌బిఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ వారు 80 వేలు మంజూరు చేసిందని తెలిపారు. స్వశక్తి సంఘాల మహిళలు ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ పాలసీలో పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఆపదలో ఉన్నవారికి ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఇన్సూరెన్స్ ఉద్యోగి అరున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందేవిధంగా చూడాలి

**- మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివిస్తూ ప్రోత్సహించారు. ఉపాధ్యాయ బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోయివాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పోషకాహారాన్ని అందజేయాలని, సామర్థ్యాలను పెంపొందించాలని, అభ్యసన కృత్యాలను నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా మన ఊరు–మన బడి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధర, మండల విద్యాధికారి రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల, తరగతి, విద్యార్థులను పరిశీలించిన డీఈఓ

# పశుపోషణపై పాడి రైతులకు అవగాహన కల్పించాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

పశుపోషణపై పాడి రైతులకు అవగాహన కల్పించేలా సంబంధిత శాఖ అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పశువైద్య, సంవర్ధకశాఖ సంచాలకులు సురేష్‌తోక లిసి పాడి పశువులలో ముద్దుచర్మ వ్యాధిపై తీసుకోవాల్సి న జాగ్రత్తలతో కూడిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ ,శాస్త్రీయ పోషణ పద్దతులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆవులు,గేదె జాతిలో సూక్ష్మ,క్రిమి, కీటకాల ద్వారా వ్యాప్తి చెందే ముద్ద చర్మ వ్యాధి సోకినప్పుడు రెండు , మూడురోజుల పాటు జ్వరం ఉంటుందని, శరీరంపై రెండు నుండి 5 సెంటీమీటర్లు గుండ్రంగా కురుపులు వస్తాయని, ఆకలి మందగిస్తుందని, కాళ్లు వాపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా పాల ఉత్పత్తిలో తగ్గుదల ఉంటుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరుచేసి పశువైద్యులు సూచనల మేరకు చికిత్స అందించాలని వ్యాధి సోకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని, కొత్తగా మందలోకి చేర్చే ముందు పశువులను 15 రోజుల పాటు క్వారంటైన్ చేయాలని పశువలు ఉంటే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు.



# వ్యవసాయ యంత్రాల పంపిణీ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**



ప్రధానమంత్రి కిసాన్‌యోజన కింద సబ్సీడి ద్వారా రైతులకు మంజూరైన వ్యవసాయ యంత్రాలను జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పంపిణి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సబ్సీడి ద్వారా మంజూరైన వ్యవసాయ యంత్రాలను అర్హులైన రైతులకు అందజేశారు. దీనిలో భాగంగా వ్యవసాయ యంత్రాలైన డ్రోన్ డిస్టుబ్యూషన్, చార్జింగ్ పంపులు, పెట్రోల్ స్ప్రే పంపులతో పాటు పలు యంత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ సురేందర్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, నాయకులు నిస్సార్, గోపాల్‌నాయక్, సత్యనారాయణ, తిరుపతి, ఆంజనేయులు, శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్రం సూరు వర్ధంతి

**- కుమ్రం సూరు విగ్రహ ఏర్పాటుకు హామీ**

**పెంబి,ప్రభాతవార్త**

పెంబి మండలంలోని వేణునగర్ గ్రామంలో ఆదివాసి పోరాట యోధుడు కుమ్రం సూరు 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షుడు అజ్మీర శ్యామ్‌నాయక్ హాజరయ్యారు. కుమ్రం సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్రం సూరు విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కుమ్రం సూరు సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ రాధ రమేష్, నాయకులు గాండ్ల శంకర్, విలాస్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విస్తరణ సేవలు ప్రారంభించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

చించోలిలోని మహిళా ప్రాంగణంలో మహిళా ఆరోగ్య సహాయకులకు, ఆశా కార్యకర్తలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల సంరక్షణ విస్తరణ సేవల ప్యాకేజీ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ప్రజలకు మరింత చేరువగా, దగ్గరగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను విస్తరిస్తుందని తెలిపారు. దానిలో భాగంగా మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధులకు చికిత్సలతో పాటుగా పాలేయ్ టివ్‌కేర్, వృద్ధుల సంరక్షన, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సేవలు, కంటి, దంతసేవలు అందిస్తుందని తెలిపారు. ఈ సేవలపై ఆశా కార్యకర్తల జ్ఞానాన్ని, అవగాహనను పెంచడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారకు. ఆశా కార్యకర్తలందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజల్లో సాధారణ ప్రసవాల పట్ల అవగాహన కల్పించి ఆపరేషన్ ప్రసవాలను తగ్గించాలని దానికొరకు వచ్చే సోమవారం నుంచి అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజల్లోకి తీసుకువెళ్లి సాధారణ ప్రసవాలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేంధర్, కార్యనిర్వహక అధికారులు డాక్టర్ నిఖిలారాణి, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీంధర్, మహిళా ప్రాంగణం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, డిపిహెచ్‌ఎన్ఓ సాయమ్మ, శిక్షణనిచ్చే ఫెసిలిటీర్స్, సరస్వతి, లక్ష్మి, దుర్గభవాని, జయలలిత, విమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# పోలీస్‌స్టేషన్‌లో ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

**పెంచికల్‌పేట్,ప్రభాతవార్త**

పెంచికల్‌పేట్ మం డలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జడ్పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఇంచార్జి ఎస్ఐ గంగారాం గన్స్ మెకానిజం, వాటిని ఎప్పుడు తయారు చేశారు. ఎవరు ఎలా ఉపగిస్తారు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్‌లో విధి నిర్వహణ, పిర్యాదు ఎవరికి చేయాలని అనే, తదతర విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత సేవలందించాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**



పశుపోషణపై స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల ప్రజలకు మరింత సేవలందించాలని రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ స్వచ్ఛందం సంస్థ జేపసి జిల్లా కోఆర్డినేటర్‌గా ఎన్నికైన ఎంఏ ఆజాద్ యువజన సంఘం అధ్యక్షుడు సయ్యద్ అలీను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్వచ్ఛంద సంస్థల జేఏసీ జిల్లా కోఆర్డినేటర్‌గా చోటు దక్కడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్వచ్ఛందం సంస్థ జేపసి రాష్ట్ర కోఆర్డినేటర్ అడ వెంకటేష్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ షేక్ జమీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కనక గంగారాం, ఉప సర్పంచ్ షేక్ అబ్బు, నాయకులు జన్నావార్ పవన్‌కుమార్, కెరళా గ్రామ పాఠశాల ఇంచార్జి షేక్ అఖిల్, కొలాం సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం రాజు, మీసేవా నిర్వాహకుడు సయ్యద్ ముబిన్, అజిముద్దీన్, ఇబ్రహిం, బాపురావు, తదితరులు ఉన్నారు.

# అధిక దిగుబడి తీసుకొచ్చే విత్తనాలనే వాడాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

రైతులకు అధిక దిగుబడి వచ్చే విత్తనాలనే వాడాలని అంకూర్ కంపెని టీఎం గంగయ్య రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని తేజాపూర్ గ్రామంలో అంకూర్ పత్తి విత్తనం గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించి వాటి ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కంపెని విత్తనాలు వాడడం వల్ల పెద్ద పెద్ద కాయలతో బరువైన పత్తి దిగుబడి ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ సత్యనారాయణ, రాజు, రైతులు పాల్గొన్నారు.



# అన్ని పారామీటర్‌లలో రాజన్న సిరిసిల్లను ముందంజలో నిలపాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అన్ని పారామీటర్లలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ముందు నిలపాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేత మహంతి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మిని మీటింగ్‌లో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ శ్వేత మహంతి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్‌లతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకురాలు సాధ్యమైనంత ఎక్కువగా ప్రసావాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేల చూడాలన్నారు. గర్భిణీలు రక్తహీనత సమస్యను ఆదిలోనే గుర్తించి డెలివరి ఆయ్యే సమయానికి సుఖప్రసవం అయ్యే విధంగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో పాటు మెడికల్ ఆఫీసర్లు పకడ్బందిగా బర్త్‌ప్లాన్ చేయాలని ఆదేశించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం క్రింద రక్త పోటు, షుగర్‌తో బాధపడుతున్న పేదలందరికి ఉచిత మందులు అందించి వాటిని సరిగ్గా వాడేవిధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ఔషది సంజీవిని టెలిమెడిసిన్‌పై సమీక్షిస్తు సబ్ సెంటర్ నుండి పిహెచ్‌సికి అక్కడి నుండి సిహెచ్ డాక్టర్లుకు లాగిన్ అయి ఉండాలని వచ్చే రోగులకు నిపుణులైన వైద్యులచే సలహాలు, సూచనలు, తీసుకుని మెరుగైన వైద్యం అందించేందుకు టెలిమెడిసిన్ వ్యవస్థ ఎంతగానో





ఉపయెగపడుతుందన్నారు. క్షయ వ్యాధి నివారణపై సమీక్షస్తూ రోగులకు పౌష్టికహారానికి ఇచ్చే నెల 500 రుపాయల అర్ధిక సహాయం క్షయ బాధితులకు అందేలా చూడాలన్నారు. అనుమానిత హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్ రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ వ్యక్తులను గుర్తించి వారిని జిల్ల కేంద్ర ఆసుపత్రిలో సంపూల్స్ సేకరించాలని చెప్పారు. సేకరించిన శాంపుల్స్ ను నిర్ధారణ కోసం హైదరాబాద్‌లో ఎంఎన్‌జెకు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్షయ వ్యాధి ప్రోగ్రాం జూయింట్ డైరెక్టర్ రాజేశం, తెలంగాణ డయాగ్నస్టిక్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నందిత, డాక్టర్ ప్రసాద్, జిల్లా వైద్యధికారి సుమాన్ మోహన్, జిల్లా డిప్యూటి వైధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి మీనాక్షి, ఇమ్మ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి మహేష్, ఐఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాక్షులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

**శాంప్యూల్స్ ఎక్కువగా వచ్చేలా చూడాలి :** డయాగ్నస్టిక్ సెంటర్ వచ్చే షాంపుల్స్ తక్కువగా ఉన్నాయని మరిన్ని ఎక్కువగా వచ్చేలా చూడాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేత మహంతి అధికారులకు సూచించారు. డయాగ్నస్టిక్ సెంటర్ ను సందర్శించారు. ల్యాబ్ మెయింటెనెన్స్, మెడికల్ ఎక్విప్మెంట్ ఎల్లపుడు ఉండే విధంగా ముందే ఇండెంట్ పెట్టుకోవాలని జిల్లా ఆసపత్రి పర్యవేక్షకులు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సంచాలకురాలు శ్వేత మహంతి సూచించారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించాలి

**- బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు, బాదితులకు జరిగిన లబ్దిపై కమిటీ సభ్యులు చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభ్యులు కోరారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి ఎస్సీ, ఎస్టీలతో పాటు మిగితా ప్రజానీకానికి అవగాహన కల్పించాలనిఒ తద్వారా ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలను నిరోధించగలమని, దాదాపు అన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో భూతగాదాలు ఎక్కువ శాతం ఉన్నందున రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూముల






రిజిస్ట్రేషన్‌లో ప్రత్యేక చొరవ చూపాలని, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేపట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగినప్పుడు వెంటనే స్పందించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరగా చార్జిషీట్ నమోదు చేయాలని జగిత్యాల, మెట్టుపల్లి డిఎస్పీలను ఆదేశించారు. అదే విధంగా కేసులు నమోదై నష్ట పరిహారం కోసం ఎదురుచూస్తున్న బాధిత ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగి త్వరగా నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతినెల జరిగే పౌరహక్కుల దినోత్సవంలో మండల తహశీల్దార్‌లు, సబ్ ఇన్స్పెక్టర్‌లు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పట్ల దురాగతాలను కూకటి వేళ్లతో పెకిలించాల్సిన అవసరం అందరిపైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మాధురి, డిఎస్పీలు ప్రకాష్, రవీంధర్‌రెడ్డి, రామానుజం, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ముగిసిన అథ్లెటిక్స్ పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రోబాల్ 2022-23 పోటీలు విజయవంతంగా ముగిశాయి. శుక్రవారం ముగింపు కార్యక్రమానికి ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ హాజరై విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులను కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే స్పూర్తితో అక్కడ కూడా ప్రతిభ కనబరచాలని, సింగరేణికి మంచి పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు గండ్ర దామోదర్ రావు, రాంమోహన్, సిహెచ్. లక్ష్మినారాయణ, సుందర్ రాజ్, బంగారు సారంగపాణి, రమేష్, సత్యనారాయణ, అభిలాష్, వీరారెడ్డి ఉన్నారు.




# సింగరేణిలో ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికల నిర్వహించేందుకు రాష్ట్ర హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం నాడు కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వేసిన పిటిషన్‌కు హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని సంస్థను ఆదేశించింది. 5 జాతీయ సంఘాల్లో మూడు సంఘాలు ఎన్నికల కాలపరిమితి దాటి పోయిందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోర్టు సింగరేణి యాజమాన్యాన్ని, కార్మిక శాఖ అధికారులకు అనేక సార్లు లేఖల ద్వారా సంప్రదించినప్పటికీ ఎన్నికల నిర్వహణ జాప్యం జరగడం వల్ల కోర్టును ఆశ్రయించారు. న్యాయం స్థానం శుక్రవారం నాడు కాలపరిమితి దాటినందున ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో సింగరేణిలో ఎన్నికల నగారా మోగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ సంఘాల నాయకులు తమ వాధన గెలిచిందని, ఇక రానున్న తమ యూనియనే విజయం సాధిస్తుందని ధీమాతో ఉన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పారదర్శకంగా ముగిసిన వాహనాల వేలం

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**





**తంగళపల్లి, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తంగళపల్లి మండలం తాడూర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం నిర్వహించిన వాహనాల వేలం పారదర్శకంగా ముగిసినట్లు అదనపు ఎస్పీ చంద్రయ్య తెలిపారు. యాక్షన్ కమిటీ ఆధ్వర ంయలో జిల్లాలో పలు సందర్భాల్లో స్వాధీనపరుచుకున్న రోడ్లమీద వదిలేసిన వాహనాలను జిల్లా ఎస్పీ సూచనల మేరకు వాహనాల వేలం నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వేలం పాటలో మొత్తం 72 వాహనాలు అందులో (స్క్రాప్ 69, వినియోగంలో ఉన్న వాహనాలు 3) పోలీసులు వేలం పాట నిర్వహించగా ఈ వేలం నిర్వహణ ద్వారా మొత్తం 5 లక్షల 61 వేలు మరియు జిల్లాలో ఉన్న అన్ని కార్యాలయాల్లో, పోలీసు స్టేషన్‌లో సర్వీస్‌లో లేని కిట్ ఆర్టికల్స్, పాతబడిన టెంట్లు, ఇనుప సామాగ్రి, జనరేటర్, స్టోర్ వస్తువులను పోలీసులు వేలం పాట నిర్వహించగా ఈ వేలం నిర్వహణ ద్వారా వచ్చిన రూ. 25,550లు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నారు. 60కి పైగా కొనుగోలుదారులు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ రవికుమార్, ఆర్ఐ రజనీకాంత్, కుమారస్వామి, యాదగిరి, కమ్యూనికేషన్, సిఐ శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేంది లేదు పెద్దపల్లి డిపిఓ చంద్రమౌళి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని పెద్దపల్లి జిల్ల పంచాయతీ అధికారి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలంలోని శివపల్లి, నర్సపూర్ గ్రామాలలో సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామాల్లో మంచినీటి పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సెగ్రికేషన్ నర్సరీలను పరిశీలించారు. ప్రభుత్వా ఆసుపత్రిలో ఎన్సీడీ కిడ్స్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి, నర్సాపూర్ సర్పంచి తంగేళ్ల స్వప్న, కుమారులతో పాటు అధికారులు పాల్గొన్నారు.